



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 18 ఫిబ్రవరి 2026 16 పేజీలు


## మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి..

### - రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈ.ఆర్.ఓ., ఏ.ఈ.ఆర్.ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణకు ముందుగా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకు గాను గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి మ్యాపింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏఈఆర్ఓ లు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా (మిగతా 2లో)




## సుల్తానాబాద్ మున్సిపల్ పీఠం

## కాంగ్రెస్ కైవసం

### - చైర్మన్‌గా బిరుదు రాధాకృష్ణ


### - వైస్ చైర్మన్‌గా అంతటి పుష్పలత - అన్నయ్య గౌడ్

**సూర్య సుల్తానాబాద్**

సుల్తానాబాద్ మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మంగళవారం మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు జరిగిన ఎన్నికల్లో 4వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ బిరుదు రాధా కృష్ణను చైర్మన్‌గా, వైస్ చైర్ పర్సన్‌గా 10 వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అంతటి పుష్పలతను (మిగతా 2లో)










## అధికారుల్లో జవాబుదారితనం పెంచేందుకు ఆర్టిఐ

### - సమాచారం ఇప్పించడమే అంతిమ లక్ష్యం

### - 8 నెలల్లో 9వేల అప్పీళ్ల పరిష్కారం

### - 13 శాఖల్లో జీరో పెండింగ్

### - రాష్ట్ర సమాచార కమిషనర్లు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అధికారుల్లో జవాబుదారి తనం పెంచేందుకు ఆర్టిఐ చట్టం దోహదం చేస్తుందని, దరఖాస్తుదారుకు సమాచారం ఇప్పించడమే కమిషన్ అంతిమ లక్ష్యమని రాష్ట్ర సమాచార కమిషనర్లు పేర్కొన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం రాష్ట్ర సమాచార కమిషనర్లు పివి శ్రీనివాసరావు, భోరెడ్డి అయోధ్య రెడ్డి, మోసినా పర్వీన్, దేశాల భోపాల్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 మే 14న రాష్ట్ర సమాచార కమిషనర్లుగా తాము బాధ్యత తీసుకునే నాటికి 17 వేలా 808 (మిగతా 2లో)

## కన్న తండ్రే కాల యముడు

**సూర్య - మానకొండూర్ :**



కన్న తండ్రే కుమారుడిని అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటన మానకొం డూర్ లో కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను కరీంనగర్ రూరల్ ఏసీపీవిజయ్ కుమార్ మీడియాకు వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాలు నిందితుడు పురం కనకయ్య అనే వ్యక్తి తన కుమారుడైన శ్రీనివాస్ (35)ను హత్య చేశాడు. మృతుడు శ్రీనివాస్ నిత్యం మద్యం తాగి వచ్చి తండ్రిని వేధిస్తుండేవాడు. పెళ్లి కాలేదన్న బాధతో పాటు,నిరంతరం గొడవలు పడుతుండటంతో కనకయ్య తీవ్ర మనస్తాపానికి గురయ్యాడని అన్నారు. సోమ వారం రాత్రి సమయంలో మళ్లీ తండ్రీ కొడు కుల మధ్య గొడవ జరిగిందని శ్రీనివాస్ నిద్రపోయిన తర్వాత, కనకయ్య పక్కనే ఉన్న ఒక బండరాయితో కుమారుడి తలపై బలంగా బాదా డు. దీంతో శ్రీనివాస్ అక్కడికక్కడే ప్రాణాలు విడి చాడు. హత్య అనంతరం నిందితుడు కనకయ్య స్వ యంగా మానకొండూరు పోలీస్ స్టేషన్ కు వెళ్లి పోలీసుల ఎదుట లొంగిపోయాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపీ విజయ్ కుమార్,సి.ఐ.సంజీవ్ తెలిపారు.

## యూరియా బుకింగ్‌లో

## ఏమైనా సమస్యలు ఉన్నాయా?

### - రైతులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

### - యూరియా విక్రయ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

యూరియా బుకింగ్ యాప్ పనితీరుపై రైతుల అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అడిగి తెలుసుకున్నారు. కొత్తపల్లి మండలంలోని డిసిఎంఎస్ చింతకుంట, డీసీఎంఎస్ మల్కాపూర్ ఫర్టిలైజర్ దుకాణాలను, గోదామును కలెక్టర్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఎరువుల సరఫరా, యూరియా అమ్మకం, నిల్వల రిజిస్టర్ తనిఖీ చేశారు. ఎరువుల నిల్వ చేసిన గోదామును సందర్శించి ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా యూరియా తీసుకునేందుకు అక్కడికి వచ్చిన రైతులు రిట్టనేని మల్లయ్య, గులిగెపు బక్కయ్య, సత్యనారాయణ రెడ్డిలతో మాట్లాడారు. యూరియా ఆన్లైన్ ద్వారా తీసుకునేందుకు ఏర్పాటు చేసిన యాప్ విధానం గురించి వారి అభిప్రాయం అడిగి తెలుసుకున్నారు. యాప్‌లో యూరియా తీసుకునే (మిగతా 2లో)





నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
బుధవారం 18 ఫిబ్రవరి 2026 3


# బతుకమ్మ చీరలు కుప్పలుగా వృధా...

- గ్రామపంచాయతీ కార్యాలయంలో కుప్పలు తిప్పలుగా దర్శనం...
- పట్టించుకోని సంబంధిత అధికారులు...
- చీరలన్నీ నిరుపయోగంగా మారడంతో మహిళలు,ప్రజలు మండిపాటు...

**సూర్య, ముస్తాబాద్**

బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణలో పంపిణీ చేసిన చీరలు ఎన్నికల కోడ్,పాలనా మార్పుల వల్ల నిరుపయోగంగా మూలల్లో పడిపోయాయి.గత బిఆర్ఎస్ ప్రభుత్వం18 సంవత్సరాలు నిండి ప్రభుత్వం రేషన్ కార్డుదారులైన మహిళలకు చీరలు పంపడం ప్రారంభించినప్పటికీ,2023 ఎన్నికల కారణంగా సగం మాత్రమే పంచబడి మిగిలినవి పంచాయతీ కార్యాలయాల్లో కుప్పలుగా ఉన్నాయి. ఎన్నికలు అయిపోయి నూతన ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడిచిన చీరలు కుప్పలుగా ఉండి, పంచక పోవడానికి గల కారణం ఏమిటో??



అని ప్రజలు,మహిళలు సందేహంలో ఉన్నారు.

**- నిరుపయోగంగా ఉన్న చీరలు....**

2023 బతుకమ్మ సమయంలో శాసనసభ ఎన్నికల కోడ్ వల్ల పూర్తి పంపిణీ ఆగిపోయింది. చీరల పంపిణీకి కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వలేదు.నూతన కాంగ్రెస్ ప్రభుత్వం 2024 తర్వాత చీరలను తిరిగి వాపసు చేయలేకపోవడం, మిగిలిన మహిళలకు పంచకపోవడంతో ఎలుకలు, ధూళి, కాప్పుడల్లా మారాయి. ప్రభుత్వం అంత ఖర్చు చేసి తెచ్చిన చీరలన్నీ నిరుపయోగంగా మారడంతో మహిళలు,ప్రజలు మండిపడుతున్నారని " రాజుల సొమ్ము రాళ్ల పాలు" అన్న చందంగా ప్రభుత్వ అధికారుల తీరు ఉందని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మిగిలిన చీరలను వెంటనే పంచాలని లేదా వాపస్ తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య, సిరిసిల్ల టౌన్**



భారత రాష్ట్ర సమితి రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 72వ జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. వందలాదిమంది కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తెలంగాణ భవనంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు 72వ జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు జిల్లా నలుమూలల నుండి హాజరైన కార్యకర్తల సమక్షంలో జిల్లా అధ్యక్షుడు కేక్ కట్ చేశారు.అనంతరం టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు.తెలంగాణ భవనం ప్రాంగణంలో మొక్కలను నాటారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ కారణజన్ముడు కేసీఆర్ నిండు నూరేళ్ల ఆష్టైశ్వర్యాలతో తులతూగాలని కాంక్షించారు. రానున్న భవిష్యత్ ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు.కేసీఆర్ నాయకత్వాన్ని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ అరుణ రాఘవ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడూరు ప్రవీణ్,బొల్లి రామ్మోహన్,మున్సిపల్ చైర్పర్సన్ జిందం కల, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి,జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఆకునూరు శంకరయ్య,ప్రస్తుత కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదినవేడుకలు

- ఊరూరా కేక్ కటింగ్‌లు, బాణసంచాల పెల్చుళ్ళ సంబరాలు

**సూర్య, ఇల్లంతకుంట**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన ఇల్లంతకుంట బస్టాండ్ ఆవరణలో పాటు మండలం లోని అన్నీ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్‌లు ఏర్పాటు చేసి కటింగ్ చేస్తూ, బాణసంచాలు పేల్చి, స్వీట్లు పంపిణీ చేస్తూ ఘనంగా జరుపుకున్నారు.బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పల్లే నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో ఇల్లంతకుంటలో ఏర్పాటు చేయగా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచ్, ఎంపిటిసిలు పాల్గొని మాట్లాడారు. మండల కేంద్రంలోని గంగాధర క్షేత్రంలో పూజలు నిర్వహించి తెలంగాణ



తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభి వృద్ధికి బాటలు చేసిన మీకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు.కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆయన చూపిన అభివృద్ధి మార్గంలో రాష్ట్రం మరింత ముందుకు సాగాలని మళ్ళీ కేసీఆర్ అధికారంలోకి రావాలని కోరారు. అనంతగిరి బద్దిపోచమ్మ తల్లీ ఆలయంలో ప్రత్యేక పూజలు బిఆర్ఎస్ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చెరుకుపల్లి రాజిరెడ్డి, గొడుగు తిరుపతి, ఉడతల వెంకన్న, కే వి న్ రెడ్డి,మీసర గంధ్ల అనిల్ కుమార్,కార్యకర్తలు పాల్గొన్నారు.



## నీలోజిపల్లిలో కెసిఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య, బోయినపల్లి**



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సందర్భంగా నీలోజిపల్లి గ్రామంలోని రామాలయం ఆలయ ఆవరణలో మొక్క నాటిన సర్పంచ్ అనుముల భాస్కర్,మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య,మాజీ జెడ్పీటిసి కొనుకటి లచ్చిరెడ్డి బిఆర్ఎస్ నాయకులు మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా బోయినపల్లి మండలం నీలోజిపల్లి ఆలయ ఆవరణలో మొక్క నాటిన సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం పురస్కరించుకొని మొక్క నాటడం జరిగింది పర్యావరణ పరిరక్షణలో భాగంగా హరిత హారం చేపట్టి పచ్చని వాతావరణాన్ని తీసుకువచ్చారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యమ నేత కేసీఆర్ జన్మదినం

- పార్టీ శ్రేణుల సంబరాలు... - ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు...

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో ఘనంగా కేసీఆర్ బాపు 72వ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి మంగళవారం కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సాధించడంతోపాటు తెలంగాణ రూపురేఖలను మార్చేసిన ఘనత కేసీఆర్కే దక్కుతుందన్నారు. తెలంగాణకు మార్గదర్శి,జాతిపిత కేసీఆర్ అని ఆయన అభివర్ణించారు.తెలంగాణ ఉన్నంతకాలం ఆయన చేపట్టిన కార్యక్రమాలు చిరస్థాయిగా నిలుస్తాయని కొనియాడారు. సమాజంలోని అన్ని వర్గాలు కేసీఆర్ ప్రభుత్వం హయాంలోనే లబ్ధి పొందాయన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, మాజీ జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యుడు చాంద్ పాషా, బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్,మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఉస్మాన్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు దేవరాజు,గ్రామ శాఖ అధ్యక్షుడు నాగరాజు, దర్శనాల రామస్వామి, భాస్కర్, సీనియర్ నాయకులు భగవంతం,తిరుపతి, పిట్ల లింబాద్రి సంతోష్ నాయక్, దేవరాజు, దేవేందర్, మాజీ ఉప సర్పంచ్ రవి, మీడియా కన్వీనర్ రాజశేఖర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు కుర్చీలు అందజేత...

**సూర్య, ముస్తాబాద్**



కెసిఆర్ పుట్టిన రోజు పురస్కరించుకొని మండలం లోని మొరాపూర్ గ్రామం బిఆర్ఎస్ పార్టీ యూత్ గ్రామ అధ్యక్షుడు భూక్య మధు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులకు 8 కుర్చీలు అందజేశారు.ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ...కెసిఆర్ పుట్టినరోజు వేడుకలను వినూత్నంగా జరపడం,పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు.తాను చదువుకుని విద్యాబుద్ధులు నేర్చుకున్న పాఠశాల అవసర నిమిత్తం కుర్చీలను సమకూర్చడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.నాయకులు తండా పెద్దలు రాజు నాయక్, ఉప సర్పంచ్ రవికుమార్,వార్డ్ సభ్యులు నరహరి, నరసింహ,జిల్లా నరేష్, మోహన్,బట్టు పరశురాములు,స్కూల్ చైర్మన్ భూక్య అనిత,ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
బుధవారం 18 ఫిబ్రవరి 2026



# జాతీయ స్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలి

**సూర్య జగిత్యాల అర్బన్**

ఓసిల న్యాయమైన డిమాండ్ల సాధనకోసం, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పటిష్టంగా అమలు చేయడానికిగాను జాతీయ స్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలనీ ఓసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జగిత్యాల జిల్లా కన్వీనర్ మహంకాళి రాజన్న, వంచ లక్ష్మీరెడ్డిలు డిమాండ్ చేశారు. మంగళవారం ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య నాయకులతో కలిసి కిషన్ రెడ్డి, రాజన్న, లక్ష్మి రెడ్డిలు జగిత్యాలలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి, రాజన్న, లక్ష్మీరెడ్డిలు దేశవ్యాప్తంగా ఓసిల స్థితి గతులను అధ్యయనం చేసి జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. అగ్రవర్ణాల్లోని ఆర్థికంగా వెనుక బడి ఉన్న



ప్పటికీ రిజర్వేషన్లు లేని కారణంగా అటు సంక్షేమ పథకాల ఫలాలు, ఇటు రాజకీయ పదవులు పొందలేక పోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జనరల్ స్థానాల్లో కూడా ఓసిలకు రాజకీయ పార్టీలు అవకాశం ఇవ్వక పోవడం వల్ల రాజకీయంగానూ వెనుక బడిపోతున్నారని వారు ఆవేధన వ్యక్తం చేశారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పటిష్టంగా అమలు చేసేందుకు ఓసి జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలని కిషన్ రెడ్డి, రాజన్న, లక్ష్మీరెడ్డి లు డిమాండ్ చేశారు. ఈ నెల 23న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఓసి జేఏసీ రాష్ట్ర స్థాయి పిలుపు మేరకు ఓసిల న్యాయమైన డిమాండ్ల సాధించేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేదుకు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓసి జేఏసీ జగిత్యాల జిల్లా ఓసి నాయకులు సిరిసిల్ల వేణుగోపాల్, బద్ధం నారాయణ రెడ్డి,సంత గౌతమ్ రెడ్డి, అయిల్నేని స్వప్న రావు,ఎడమల జీవన్ రెడ్డి,రాజేందర్ రెడ్డి, నవీన్ రెడ్డి,పుల్లూరి సత్యనారాయణ, సిరిసిల్ల రాజేందర్ శర్మ, చెట్ల జానకి, ఉటూరి కళ్యాణి, నాగిశెట్టి అపర్ణ, శ్రీనివాస్, పద్మా రెడ్డి, వంచ లక్ష్మిరెడ్డి, వాణి తదితరులున్నారు.

## పది' విద్యార్థులకు సర్కారు స్నాక్స్

**- యేకిన్‌పూర్ జడ్పీహెచ్ఎస్‌లో ప్రారంభించిన కౌన్సిలర్ శిరీష శేఖర్**

**సూర్య కోరుట్ల రూరల్**



పదో తరగతి విద్యార్థుల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సాయం కాలపు అల్పాహారం (స్నాక్స్) పంపిణీ కార్యక్రమం కోరుట్ల పట్టణంలో మొదలైంది. పట్టణంలోని 6వ వార్డు యేకిన్‌పూర్‌లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం ఈ కార్యక్రమాన్ని స్థానిక వార్డు కౌన్సిలర్ శిరీష శేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటూ, విద్యపై విద్యార్థులపై మరింత శ్రద్ధ వహించేందుకు ప్రభుత్వం ఈ స్నాక్స్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. విద్యార్థులు ఈ సదవ కాశాన్ని వినియోగించుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్గం రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు శ్రీనివాస స్వామి, రాజిరెడ్డి, సంజీవరాణి, చైత్ర, లత, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్స్ సమాజానికి మార్గదర్శకులు

**- జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సీనియర్ సిటిజెన్లు, పెన్షనర్లు సమాజానికి మార్గదర్శకులని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ అన్నారు. సమిండ్ల వాణి శ్రీనివాస్ దంపతులను మంగళవారం వారి స్వగృహంలో సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో కలిసి పుష్ప గుచ్చాలు అందించి, మెమంటోలు, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సమిండ్ల వాణి మాట్లాడుతూ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ వయో వృద్ధులకు చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్,కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాతం, పెన్షనర్ల కార్యదర్శి పి.సి. హన్మంత్ రెడ్డి, నాయకులు పి. అశోక్ రావు, వి. ప్రకాష్ రావు, కే. సత్యనారాయణ, కే.ఆంజనేయులు, బాలయ్య, ఎం. డి. యాకూబ్, సయ్యద్ యూసుఫ్, ఎం.డి. ఇక్బల్, జాఫర్, బొల్లం విజయ్, జిల్లా, డివిజన్, మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య ఎండపల్లి**



బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72 వ జన్మదిన వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు.మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో ఎండపల్లి మండల కేంద్రంలో కేకు కట్ చేసి కెసిఆర్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ సాధించడంతోపాటు తెలంగాణ రూపురేఖలను మార్చేసిన ఘనత కెసిఆర్ కు దక్కుతుందన్నారు.తెలంగాణకు మార్గదర్శి,కేసీఆర్ అని,తెలంగాణ రాష్ట్ర సాధన నుండి నేడు సాధించిన తెలంగాణ అభివృద్ధి వరకు కెసిఆర్ అందించిన నాయకత్వం అద్భుతమని అది చరిత్రలో నిలిచిపోతుందని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎండపల్లి సర్పంచ్ మారం సునీత జలంధర్ రెడ్డి,శానబండ గ్రామ సర్పంచ్ గాదం భాస్కర్, ఉప్పు రాజయ్య, గంధం లక్ష్మీనారాయణ, గంధం తిరుపతి,సుధగోని శ్రీనివాస్, పోతు తిరుపతి, గంధం రవి, విలాసాగరం శ్రీనివాస్, పడిదం వెంకటేష్, గౌరీ చిరంజీవి, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజా బాటలో నూతన ట్రాన్స్ఫార్మర్‌ని అమర్చిన విద్యుత్ అధికారులు

**సూర్య కోరుట్ల రూరల్**



ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా చిన్న మెట్పల్లి గ్రామంలో వాటర్ ట్యాంక్ ఏరియాలో సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫర్ ట్రాన్స్ ఫార్మర్ ఓవర్ లోడ్‌తో గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లడంతో సర్పంచ్ కృషితో అదనంగా మరొక 25 కెవిఎ ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ అధికారులు అమర్చారు.చిన్న మెట్పల్లి గ్రామ సర్పంచ్ మహమ్మద్ రహీం ప్రారంభించా రు. ఇందులో కోరుట్ల రూరల్ ఏఈ భూక్య శ్రీనివాస్,గ్రామ ఉప సర్పంచ్ వెలుమల మంజుల ఎకంబర్, వార్డు సభ్యులు మేకల రమేష్, ముత్యాల రాజేష్, అసిస్టెంట్ లైన్మెన్ శేఖర్, గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య మెట్పల్లి రూరల్**



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మంగళవారం బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండలం లోని జగ్గసాగర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోటు బుక్కులు, పెన్నులు బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముదాం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లోక కళ్యాణార్థం అమావాస్య గాయత్రి మహా యజ్ఞం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మాఘ మాస అమావాస్య సందర్భంగా మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రం లోని గాయత్రి జ్ఞాన మందిరంలో గాయత్రీ యజ్ఞం మృత్యుంజయ హోమం కాసం అశోక్ గురూజీ పర్యవేక్షణలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పుట్టబత్తిన శంకర్ దంపతులు పోచమ్మల సంపత్, మంచి గంగారాం, లంబ తిరుపతి, మండలూజు భాస్కర్, కొమరవెల్లి లక్ష్మి పరివార్ సభ్యులు పరజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ అధ్యక్షులు కొమురవెల్లి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగింది.

## గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు ఓరియంటేషన్ శిక్షణ తరగతులు

**సూర్య మేడిపల్లి/ భీమారం**



మండలంలోని గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు ఈ నెల 17 నుండి 21 వరకు ఐదు రోజులు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని మండలంలోని మన్నెగూడెం గ్రామ రైతు వేదికలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల గ్రామపంచాయతీ వార్డు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులకు తమ బాధ్యతలు, గ్రామ అభివృద్ధి పథకాలు, పంచాయతీరాజ్ వ్యవస్థలో పాత్ర, ఆర్థిక నిర్వహణ, మహిళా సాధికారత లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భీమారం ఎంపీడీవో నీరజ, అధికారులు, ట్రైనర్‌లు, అన్ని గ్రామాల గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపల్లిలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పల్లి గ్రామంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.బిఆర్స్ నాయకులు గ్రామ పంచాయతీ సమీపంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మనాయక్ తండా సర్పంచ్ భూక్యా సంతోష్ నాయక్,సీనియర్ నాయకులు సాంబారి గంగాధర్, మ్యకల జేలంధర్,మెసు భీమనర్సు, పంపార్తి రంజిత్, భూతగడ్డ అంజన్న,సిలివేరి రమేష్,గుమ్మడి సతీష్,ఏలేటి లింగారెడ్డి, పుట్ట శేఖర్ పంపర్తి శేఖర్,కుంటాల శేఖర్, ఏలేటి మనోహర్ రెడ్డి,జక్కుల నరేష్,గంగాధర్,కుంటల ఇందయ్య,మ్యకల గంగాధర్,కనుక రాకేష్,సంబరి మల్లేష్,సంబరి మహిపాల్,సంబరి ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం కేసిఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ జాతి పిత స్వరాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా మంగళవారం జగిత్యాల జిల్లా ధరూర్ క్యాంప్ రామాలయంలో మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం వాల్మీకి ఆవాసం, మాత శిశు హాస్పిటల్ వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు, బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్‌లు దేవేందర్ నాయక్, అవారి పవిత్ర శివ కేసరి బాబు, కోరుగంటి రాము, హరీష్, మండల అధ్యక్షులు ఆనంద్ రావు, తుమ్మ గంగాధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, ఉప అధ్యక్షుడు వొళ్ళెం మల్లేశం సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# పెద్దపల్లి

బుధవారం 18 ఫిబ్రవరి 2026 

### సింగరేణి తారు రోడ్డును...
# కంకర రోడ్డుగా మారుస్తున్న మెగా కంపెనీ
### - భారీ వాహనాలపై నియంత్రణ కరువు

**సూర్య, సెంటినరీ కాలనీ**

తారు రోడ్డే సరిగ్గా లేదురా నాయనా అంటే... కంకర, మట్టి రోడ్డుగా మారుస్తున్న భారీ వాహనాల కథ ఇది. జాతీయ రహదారి నిర్మాణంకు మట్టిని త్యాగం చేస్తున్న సింగరేణి సంస్థ రోడ్డుకు మెగా కంపెనీ ఎసరు పెట్టింది. సింగరేణి ఆర్జీ-3 యజమాన్యం పరిధిలో భారీ డంప్ యార్డులో (మట్టి కుప్పలు) ఉన్నాయి. ఈ క్రమంలో ఈ ప్రాంతం నుంచి జాతీయ రహదారి వెళుతుంది. వీరు కాస్త ఈ ఓబి మట్టి కావాలని కలెక్టర్‌కు రిక్వెషన్ పెట్టుకున్నారు. జాతీయ రహదారి నిర్మాణంకు మట్టి మంజూర్ చేశారు.సుమారు 30 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి కావాలని కోరినట్లు తెలిసింది. దీనికి విడుతలవారీగా ఓబీకి రాయల్టీ నిధులు మెగా కంపెనీ చెల్లిస్తుంది. సింగరేణి యాజమాన్యం అడ్రియాల గనికి దగ్గర్‌లో ఒక డంప్ యార్డ్ చూపించి ఓబీ మట్టి తరలించుకోవాలని సూచించారు. దీంతో భారీ వాహనాలైనా టిప్పర్లు ఓబీ మట్టిని ప్రతిరోజు తరలిస్తున్నాయి. ఇక అసలు కథ ఇక్కడే ప్రారంభమైంది. అడ్రియాల గని ప్రాంతం నుండి జీ.ఎం కార్యాలయం, పన్నూరు మీదుగా పెద్దపల్లి-మంథని ఆర్‌డబి రహదారిలోని రత్నాపూర్, నాగేపల్లి, ఆదివారం పేట, పుట్టపాక వరకు ఈ భారీ వాహనాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో అడ్రియాల గని నుండి జిఎం కార్యాలయం, పన్నూరు, పన్నూరు క్రాస్ రోడ్డు వరకు వేసిన సింగరేణి తార రోడ్డు కాస్త కంకర, మట్టి రోడ్డుగా మారిపోతుంది. దుమ్ము, ధూళితో తమ ప్రాణాలు పోతున్నాయని స్థానిక గ్రామస్తులు చాలాసార్లు ఈ వాహనాలను అడ్డుకున్నారు. ఈ క్రమంలో మెగా వాటర్ ట్యాంక్‌ల ద్వారా దుమ్ము ధూళి లేవకుండా నీటిని చల్లిస్తున్నారు. అయినా ఫలితం శూన్యం.






**- అనుమతులు లేకున్నా రాత్రి వేళ మట్టి తరలింపు?**

క్వారీ ప్రాంతంలోకి, మైనింగ్ ప్రాంతంలోకి భారీ వాహనాలకు రాత్రివేళ అనుమతులు ఉండవు. కానీ ఓసీపీ-2 ఓబీ కుప్పల నుంచి రాత్రివేళ మెగా భారీ వాహనాలు కూడా నడుస్తున్నట్లు తెలిసింది. రాత్రివేళ ఓబి తరలించవద్దని ఉన్నతాధికారుల ఆదేశాలు ఉన్న తమ కంపెనీని అడిగేవారే లేరని ఉద్దేశంతో ఈ వాహనాలు నడుస్తున్నట్లు తెలిసింది. చిన్న ట్రాక్టర్ మట్టి తెచ్చుకుంటే సాయంత్రం 6 గంటలకు సెంటినరీ కాలనీ చెక్ పోస్ట్ వద్ద నిలిపివేస్తారు. అలాంటిది ఎలా ఈ వాహనాలు నడుస్తున్నాయి అనేదే! ప్రశ్నార్థకంగా మిగిలింది. సుమారు 30 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ కావాలని నేషనల్ హైవే అథారిటీ ఇంజనీర్ మెగా కంపెనీ తరఫున కావా లని రిక్వెస్ట్ పెట్టారు. కాగా ఇప్పటివరకు లక్ష క్యూబిక్ మీటర్లకు పైగా ఓబి తరలించినట్లు తెలుస్తోంది. మధ్యలో రాయల్టీ చెల్లించక అక్రమంగా ఓబీ తరలిస్తూ ఉంటే సింగరేణి అధికారులు నిలిపివేసినట్లు తెలిసింది. ఇక ఈ కాంట్రాక్టర్లకు సంబంధించి ఎన్ని భారీ వాహనాలు పోతున్నాయి వస్తున్నాయి అనే సమాచారం సరిగ్గా లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎవరికి వారే వాహనాలు తీసుకెళ్తున్నారు...మట్టిని నింపుకోస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.సదరు కాంట్రాక్టర్ మార్చి రెండో వారం వరకు రాయల్టీ చెల్లించనట్లు తెలిసింది. అధికారుల పర్యవేక్షణ లేక పోవడంతో, కొద్దిగా రాయాలిటీ లేకుండానే మట్టి బయటకు తరలించినట్లు సమాచారం. అదేవిధంగా మట్టి తీసే ఓబి కుప్ప వద్ద రక్షణ చర్యలు సరిగ్గా లేవని ఆరోపణలు వెలబడుతున్నాయి. ఈ విషయంపై ఆర్జీ-3 జి.ఎం. సుంకర మధుసూదన్‌ను వివరణ కోరగా, కలెక్టర్ ఆదేశాలతో రాయల్టీ చెల్లించిన విధంగా ఓబి ఇస్తున్నామని తెలిపారు. పై విషయంపై మెగా కంపెనీకి చెందిన అధికారులు ఎవరూ ఫోన్ లేపరు. ఈ విషయంపై వాట్సాప్ వివరణ కొడితే కూడా వివరణ ఇవ్వలేదు.

# రైతుబంధుతో దేశానికి దారి చూపిన రైతు బాంధవుడు కేసీఆర్
### - బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యళ్ల హరీష్ రెడ్డి

**సూర్య-గోదావరిఖని**




తెలంగాణ ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న మహా నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా మంగళవారం ఇక్కడి ప్రధాన చౌరస్తాలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యళ్ల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు పంపిణీ, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సంకల్పమే దీక్షగా స్వాభిమానాన్ని శ్వాసగా మార్చిన ఉద్యమ మహానేత, స్వరాష్ట్ర సాధకుడు, పేదల భవిష్యత్తుకు బాటలు వేసిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినోత్సవాన్ని తెలంగాణ సమాజం ఘనంగా జరుపుకుంటుందని అన్నారు. పేదల పక్షపాతిగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి వ్యవసాయం దండగ అన్న వారి కళ్లు తెరిపించి రైతుబంధు పేరుతో దేశానికే దశాదిశా చూపిన మహా నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. రైతుల కన్నీళ్లు తుడిచి రైతు బాంధవుడిగా ఇప్పటికీ రైతుల గుండెల్లో కొలువైన ఉద్యమ నాయకుడు కేసీఆర్ కొరకు ప్రజానికం ఎదురుచూస్తుంది అన్నారు. స్వరాష్ట్ర సంకల్పమే ధ్యేయంగా ఉద్యమాన్ని రచించి తెలంగాణ సాధించి ప్రజల గుండెల్లో తెలంగాణ 'బాపు'గా చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు మాదాసి రామ్మూర్తి, వడ్డేపల్లి శంకర్, బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహీద్ పాషా, మాజీ కో ఆప్షన్ తస్లీమ్ భాను, మాజీ కార్పొరేటర్లు బొబ్బిలి సతీష్, ఐత శివకుమార్, బక్కి కిషన్, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, కొండా సురేష్, పోయిల రవి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల రామస్వామి, మెరుగు చంద్ర మౌళి, చొప్పరి శ్రీనివాస్, పోలాడి శ్రీనివాసరావు, పర్స స్వాతి, కడమల్ల శ్రీహరి, నడిపెల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య - ఎలిగేడు**



ఎలిగేడు మండలం లోని సుల్తాన్‌పూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వహించి,అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.కార్యక్రమానికి పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరై కేసీఆర్ జన్మదిన కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ నాయకత్వం చారిత్రాత్మకమని,రాష్ట్ర అభివృద్ధి దిశగా ఆయన చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కవ్వంపల్లి బాపయ్య, ఉప సర్పంచ్ రమేష్ రావు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు...

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు జన్మదినం సందర్భంగా మండలంలోని హనుమంతునిపేట గ్రామంలో ఉప సర్పంచ్ మేకల కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎనగందుల కనకయ్య, ధర్మపురి, శ్రీనివాస్,రాజేశం, కిషన్ రావు, మల్లేష్, రఘు, పూదరి శ్రీనివాస్, శ్రీకాంత్, సతీష్, మల్లేశం, రాము, పలువురు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి
### - సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్క రూ భాగస్వామ్యం కావాలని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గ్రామాభివృద్ధిపై పలు తీర్మానాలు చేయడం జరిగింది. వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని తీర్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు ప్రవల్లిక ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, జక్కుల పద్మ చందన్, ఖండే లక్ష్మి గట్టయ్య, ఖండే.సాహితీ పోచం, బత్తిని ప్రశాంత్, పున్నశీ.మణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి, రమేష్, కారోబర్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య ధర్మారం**



ధర్మారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్థలో మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర సదకుడు తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కెసిఆర్ 72వ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ అద్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ మాజీ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ సామంతుల రాజ మల్లయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్లు చొప్పరి చంద్రయ్య, కోమటిరెడ్డి మల్లారెడ్డి, రైతుబంధు సమితి మాజీ జిల్లా సభ్యుడు పూస్కురు రామారావు, బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు పాకాల రాజయ్య, మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి రఫీ, ఖిలవనపర్తి సర్పంచ్ మోతే కనకయ్య, ధర్మారం మాజీ ఉపసర్పంచ్ ఆవుల లత, పార్టీ మండల ఉపాధ్యక్షుడు నాడెం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు కూరపాటి శ్రీనివాస్, దొనికేని తిరుపతి గౌడ్, పార్టీ అనుబంధ మండలాధ్యక్షులు గుజ్జేటి కనక లక్ష్మి, అజ్మీర మల్లేశం, దేవి వంశీకృష్ణ, మహిళా నాయకురాళ్లు కాంపల్లి అపర్ణ, మార్క సంధ్య, మద్రి మమత, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసి సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బండి సంజయ్ వ్యాఖ్యలు నిరాశ రాజకీయ నాటకం

**- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణారావు**



**సూర్య కరీంనగర్**

కరీంనగర్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా నిరాశతో కూడిన రాజకీయ నాటకమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణారావు విమర్శించారు. కరీంనగర్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ... తన నియోజకవర్గ పరిధిలోని హుజురాబాద్, హుస్నాబాద్, జమ్మికుంట, సిరిసిల్ల, వేములవాడ, చొప్పదండి మున్సిపాలిటీల్లో బీజేపీని గెలిపించలేకపోయిన నాయకుడు ఇప్పుడు ఒకే ఒక్క మేయర్ విజయంపై అహంకార రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. కరీంనగర్ అభివృద్ధిపై మాట్లాడాల్సింది పోయి కాంగ్రెస్--బీఆర్ఎస్--ఎంఐఎం కుట్ర అంటూ కల్పిత కథలు చెబుతున్నారని విమర్శించారు. "మేయర్ పదవి మోదీ, అమిత్ షాలకు గిఫ్ట్" అని చెబితే, ప్రజలకు అభివృద్ధి రూపంలో రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.బీజేపీ మేయర్ ఏర్పాటుపై బండి సంజయ్ స్వయంగా ఆసక్తి చూపలేదని, స్వతంత్ర కార్పొరేటర్లను సమీకరించలేదని ఆరోపించారు. బీజేపీలో చేరేందుకు ముందుకొచ్చిన నలుగురు స్వతంత్ర కార్పొరేటర్లను తిరస్కరించడం, కాంగ్రెస్‌కు పరోక్ష సహాయం చేసేలా వ్యవహరించడం ఆయన రాజకీయ కుట్రలో భాగమని పేర్కొన్నారు. అయితే బీఆర్ఎస్ ఆ కుట్రను విఫలం చేసిందన్నారు. బీఆర్ఎస్ ఎప్పుడూ బీజేపీ మేయర్ ఏర్పాటును అడ్డుకోలేదని, అలా చేయాలనుకుంటే ఫలితం వేరుగా ఉండేదని చెప్పారు. ముందుగా కుట్ర కథలు తయారు చేసి, తానే హీరోగా, బాధితుడిగా చూపించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.మున్సిపల్ ఓట్ల శాతం ప్రకారం కాంగ్రెస్‌కు 39%, బీఆర్ఎస్‌కు 29%, బీజేపీకి 15% ఓట్లు వచ్చాయని, 18 మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ విజయం సాధించగా బీజేపీ ఒక్కటే గెలిచిందని గుర్తుచేశారు. ఈ వాస్తవాలను విస్మరించి బీజేపీనే ప్రత్యామ్నాయం అనడం రాజకీయ అవివేకమని అన్నారు.ఇతర ప్రాంతాల్లో బీజేపీ మద్దతుతో కాంగ్రెస్ చైర్మన్లు ఎన్నికైన సందర్భాల్లో మౌనం పాటించడం డబుల్ స్టాండర్డ్స్ కాదా అని ప్రశ్నించారు. రాష్ట్ర నాయకులు ఇచ్చిన ప్రోత్సాహక వ్యాఖ్యలు ప్రజా ప్రయోజనాలకు దూరమని, అభివృద్ధి అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ కార్పొరేటర్లను ఢిల్లీకి తీసుకెళ్తానని చెప్పడం హాస్యాస్పదమని, నిధులు నేరుగా తీసుకురావాల్సిన బాధ్యత ఆయనదేనని అన్నారు. ఏడేళ్లు ఎంపీగా, రెండేళ్లు మంత్రిగా ఉన్నప్పటికీ కరీంనగర్‌కు తీసుకొచ్చిన ప్రధాన ప్రాజెక్ట్ ఏమిటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ ఎప్పుడూ అభివృద్ధి రాజకీయాలకే కట్టుబడి ఉందని, నిరాధార ఆరోపణలు ప్రజలను ఎక్కువ కాలం మభ్యపెట్టలేవని స్పష్టం చేశారు. కరీంనగర్ ప్రజలు మాటలు కాదు, పనులనే నమ్ముతారని జి.వి. రామకృష్ణారావు పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నగర అధక్షులు చల్ల హరి శంకర్ ,మాజీ గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహన యూనివర్సిటీలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్**



కెసిఆర్ జన్మదినం సందర్భంగా భారత రాష్ట్రా సమితి విద్యార్థి విభాగం శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి, కెసిఆర్ లాంగ్ లీవ్ నినాదాలతో, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా చుక్క శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమేనా అనే అనుమానాల మధ్య ఒక్కడంటే ఒక్కడే తెలంగాణ వస్తది అది బంగారు తెలంగాణగా మారుతుందని నమ్మిండు ఉక్కు సంకల్పం కలిగిన ఆ ఒక్కడే కేసీఆర్ ఉద్యమాల తెలంగాణను పదేళ్లలోనే ఉజ్వల తెలంగాణగా మార్చి దేశానికే తలమానికంగా నిలిపిన ధీరుడు కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యక్షుడు తిప్పనపల్లి ప్రకాష్ బిఆర్ఎస్వి ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ కళాశాల అధ్యక్షుడు నాయిని అన్వేష్, యూనివర్సిటీ నాయకులు శ్రీకాంత్, శ్రావణ్, రమేష్, రాజు, విక్రమ్, సృజన, శ్రీజ, మనోజ్ఞ, కీర్తి, నవనీత, రక్షిత, గీత, రమ్య, రజిత,నేహా, రశ్మిత, అనిత తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య చొప్పదండి**



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కెసిఆర్ జన్మదిన వేడుకలను చొప్పదండి పట్టణంలోని తెలంగాణ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి,, పట్టణ శాఖ అధ్యక్షుడు బత్తిని సంపత్ గౌడ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకై అహర్నిశలు కృషి చేసి చావుకి ఎదురెల్లి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన తెలంగాణ జాతివిత కెసిఆర్ అని కొనియాడారు. సాధించిన తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దే క్రమంలో ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని, కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి,మాజీ సర్పంచ్ వెల్మ నాగిరెడ్డి,మాజీ కౌన్సిలర్లు కొత్తూరు మహేష్ మాదూరి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి మాచర్ల సౌజన్య వినయ్ కుమార్ నాయకులు నలుమాచు రామకృష్ణ, గొల్లపల్లి శ్రావణ్ కుమార్, మంద నరసయ్య, మహమ్మద్ అజ్జు,కోమల రాజేశం జహీర్, సిపల్లి గంగయ్య, లోక రాజేశ్వర్ రెడ్డి, బైరి కన్నయ్య బిసవేని రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్**



తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు కరీంనగర్ లో ఘనంగా జరిగాయి. మార్కెట్ రోడ్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో బిఅర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణ రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, కార్పొరేటర్లు రవీందర్ సింగ్, గుగ్గిళ్ళ జయశ్రీలు అతిథులుగా పాల్గొన్నారు. నిరుపేదల సంక్షేమం కోసం పాటుపడిన మాజీ సీఎం కేసీఆర్ నిండూనూరేళ్ళు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి 10 సంవత్సరాలు తెలంగాణ ను ప్రపంచంలోనే గొప్ప రాష్ట్రంగా తీర్చి దిద్దిన ఘనత కేసీఆర్ ది అని మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని...ఆ భగవంతుణ్ణి కేసీఆర్‌కి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ రాబోవు రోజుల్లో రాష్ట్ర ప్రజలకు ఇంకా సేవలు అందించాలని కోరుకుంటున్నామని అతిథులు కేసీఆర్ సంక్షేమ పథకాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర టెంపుల్ డైరెక్టర్ పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, చుక్క శ్రీనివాస్, ఆరే రవి గౌడ్, పటేల్ సుధీర్ రెడ్డి, సుంకె శాల సంపత్ రావు, పటేల్ శ్రవణ్ రెడ్డి,సోమిరెడ్డి రాజా నరేష్ రెడ్డి, ఒల్లాల శ్రీనివాస్ గౌడ్, వడ్లకొండ పర్శరామ్, దూలం సంపత్,రవి నాయక్ మున్నా, గుర్రం మహేందర్, చొక్కారపు చంద్రం, గంటల రేణుక, అజయ్, వినోద్, అన్వేష్, చేతి చంద్ర శేఖర్, మెరుగు శ్రీనివాస్ గౌడ్, ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీణవంకలో విషాదం...

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ అంబాల రంగయ్య కన్నుమూత**

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం బేతిగల్ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రంగయ్య అకాల మరణం చెందారు. ఆయన మృతి పట్ల గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన రంగయ్య పార్టీకి, ప్రజలకు అందించిన సేవలు మరువలేనివి, వారి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అంటున్నారు. అందుబాటులో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యక ర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు తుది నివాళులు అర్పించవలసిందిగా, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుం బ సభ్యులకు ఆ భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాము.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**- బీఆర్ఎస్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో కేక్ కట్ - పండ్ల పంపిణీ**

**సూర్య జమ్మికుంట**



మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ పుట్టినరోజు వేడుకలను నూతనంగా ఎన్నికైన జమ్మికుంట మున్సిపల్ బీఆర్ఎస్ కౌన్సిలర్‌లు ఘనంగా నిర్వహించారు. వారు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కౌన్సిలర్లు మాట్లాడుతూ... హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు దిలీప్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర సాధకులు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ 72వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించామని తెలిపారు. కెసిఆర్ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన కృషి, ఉద్యమా చరిత్ర గుర్తు చేశారు. తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వాన్ని గడగడలాడించి తెలంగాణ రాష్ట్రం సాధించి తెలంగాణ జాతి పితగా పేరు సంపాదించుకున్నారు. నీళ్లు నిధులు నియామకాలు నినాదంతో కోటి ఎకరాలకు పంట నీళ్లు అందించి, లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు, నిధులు సమాకుర్చడంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత కెసిఆర్ దాని వారు కొనియాడారు. రాష్ట్రంలో కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి నూతన కలెక్టరేట్ ప్రాంగణాలను నిర్మించి పాలన మార్గాన్ని సులభతరం చేసిన ఘనత కేసిఆర్ దని అన్నారు. రానున్న రోజుల్లో జమ్మికుంట మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చి దిద్దుతామని, అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఫెరోజ్, చింతల శ్రీనివాస్, కోలుగురి సురేష్, మంద రాధ,పోలు దివ్య, పోల్నేని అజయ్, మైస శిరీష, బచ్చు మాధవి శివశంకర్, పోల్నేని శిల్ప,పొనగంటి రామ్మూర్తి, కోలుగురి సురంజాన్,మొలుగు ప్రణీత, చుంచు రమాదేవి, బీఆర్ఎస్ వార్డు అధ్యక్షులు పురేళ్ళ రాము, బిట్ల శ్రీనివాస్, బిట్ల తిరుపతి, కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ కాల్వ మల్లేశంకు ఘన సన్మానం

**సూర్య, తిమ్మాపూర్**



అలుగునూర్ చౌరస్తాలో కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా 8వ డివిజన్ నూతన కార్పొరేటర్ కాల్వ మల్లేశంను బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సత్కరించారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మండల పార్టీ అధ్యక్షుడు రావుల రమేష్ ఆయనకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ డివిజన్ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడా మరియు సాంస్కృతిక మహోత్సవం ఘనంగా నిర్వహణ

**సూర్య కరీంనగర్**



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆర్ట్స్ అండ్ కామర్స్ లో ప్రిన్సిపల్ వి.సత్య వర్ధన్ రావు ఆధ్వర్యంలో క్రీడా, సంస్కృత ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కరీంనగర్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గంగాధర్ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకొని తమ తల్లిదండ్రులకు గురువులకు సమాజానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచన చేయడం జరిగినది .అనంతరం రాష్ట్రస్థాయి, కళాశాల స్థాయిలలో వివిధ క్రీడా రంగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్ ఏ.నిర్మల రమణాచారి, సిహెచ్ శశిధర్ శర్మ సూపరిండెంట్ బల్బీర్ సింగ్ అధ్యాపకులు సత్యనారాయణ రెడ్డి, కళాశాల సీనియర్ అధ్యాపకురాలు వి.ప్రమీల, కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

# అంగరంగ వైభవంగా దుబ్బరాజన్నరతోత్సవ వేడుకలు.

**- లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు. - ప్రత్యేక ఏర్పాటు చేసిన ఆలయ అధికారులు.**

**సూర్య సారంగాపూర్**

జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీదుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో మంగళ వారం మహాశివరాత్రి జాతర సందర్భంగా రథోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహాశివరాత్రి జాతర ఉత్సవాల్లో భాగంగా చివరి రోజున ఆలయ అధికారులు రథోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఆలయ అర్చకులు స్వామివారలను అందంగా ముస్తాబు చేసి గుడి చుట్టూ చావ నిర్వహించారు. అనంతరం ఆలయ ముందు భాగంలో గల రథం ముందు స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించే రథం పై ఆశీనులు చేసి హర హర మహాదేవ శంభో శంకర అంటూ ఆలయం చుట్టూ పురవీధుల గుండా రథోత్సవ కార్యక్రమన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. రథోత్సవ కార్యక్రమం ఆసాంతం శివశత్తుల పూనకాలు,ఒగ్గు డోలు కళాకారుల విన్యాసాలు, గోండు గుస్సాడీ నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ప్రత్యేక ఆకర్షణగా మాజీ పోలీసు అధికారి మల్లయ్యా వేషధారణ ఆకట్టుకుంది. జగిత్యాల జిల్లా నుండే కాక ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లక్షలాది మంది దుబ్బరాజన్న దర్శించుకోని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులు ఆలయ అవరణతో పాటు పరిసరాలలో వన భోజనాలు నిర్వహించారు. అలాగే వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో దుబ్బ రాజన్న ఆలయనికి వచ్చిన భక్తుల కోసం ప్రత్యేకంగా భోజనాలు ఏర్పాటు చేసి అన్నదానం నిర్వహించారు. ఉదయం కరీంనగర్ పట్టభద్రుల మాజీ ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .



ఆలయ అధికారులు స్వామి వారి చిత్రపటం అందించి శాలువ కప్పి సన్మానించారు.జగిత్యాల రూరల్ సిఐ సుధాకర్ నేతృత్వంలో సారంగాపూర్ ఎస్సై పాకాల గీత ఆధ్వర్యంలో పలువురు ఎస్ఐలతో పాటు పోలీస్ సిబ్బందితో జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా ప్రత్యేక బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, ఆలయ కార్య నిర్వహణ అధికారి అనూష, వ్యవస్థాపక ధర్మకర్త పోరండ్ల శంకరయ్య, సర్పంచులు కోలపాక రాధ రాజు, ఆకుల రమేష్, రెంటం జగదీష్,చేకుట అరుణ శేఖర్ యాదవ్, ధర్మకర్తలు కోన రామ చంద్ర రెడ్డి, వాసం శ్రీనివాస్, బేర మహేష్, చెరుపురి సుభాష్,జితేందర్ యాదవ్,ఆకుల రెడ్డి,మాజీ సర్పంచ్ బొడ్డుపెల్లి రాజన్న భక్తులు పాల్గొన్నారు.





# బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి..

**- కేంద్ర మంత్రి బండి సంజయ్...**

**సూర్య కరీంనగర్**

బాల్య వివాహాలను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ స్వచ్ఛంద సంస్థ మరియు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కోసం ఏర్పాటుచేసిన ప్రచార రథాన్ని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు .ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ బాల్యం అమూల్యమైన దశ అని, బాల్య వివాహాలు పిల్లల చదువు,




ఆరోగ్యం, శారీరక-మానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. చదువు మధ్యలో ఆగిపోవడం వల్ల జీవితాంతం ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని, బాలికల విద్యను ప్రోత్సహిస్తూ ఉచిత విద్యను అందుబాటులోకి తీసుకొచ్చిందని గుర్తు చేశారు. బాల్య వివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. పిల్లలు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ స్వచ్ఛందా సంస్థ డైరెక్టర్ రాజ్ కమల్ రెడ్డి కోఆర్డినేటర్ పోలవేణి భూమేష్, భూపాలపల్లి కో ఆర్డినేటర్ తిరుపతి, ఒంటెల కరుణాకర్ రెడ్డి, బోయినిపల్లి ప్రవీణ్ కుమార్ కమ్యూనిటీ మొబిలైజర్లు లత, శ్యామల, లహరి, కోమలత, శ్రీలత, ప్రభా లత తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరాల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ సత్యప్రసాద్

**- అధికారులు సమన్వయంతో పనిచేయాలి - మౌలిక ఏర్పాట్లపై శ్రద్ధ వహించాలి**

**సూర్య ధర్మపురి:**

జిల్లాలోని ధర్మపురి, రాయపట్నం, కోటిలింగాల గోదావరి నది పుష్కరఘాట్లను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మంగళవారం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. 2027 జులై 23 నుండి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలకు వ్యవధి ఉన్నందున శాశ్వతమైన మౌలిక వసతులు, రోడ్లు, ఘాట్లు, విద్యుత్ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ధర్మపురి పట్టణానికి, కోటిలింగాల ఆలయాలకు ప్రత్యేక మాస్టర్ ప్లాన్ రూపొందిం చాలని సంబంధిత అధికారులను సూచించారు. జిల్లాలో ప్రవేశించే గోదావరి నది తీరం వెంట పుష్కర ఘాట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంటుందని, లింక్ రోడ్లు ఏర్పాట్లు, అవసరమైన చోట ఘాట్ల నిర్మాణం చేయాలని అధికారులకు వివరించారు. పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలని



అందుకు తగిన ప్రణాళికలు ముందస్తుగా ఏర్పాటు చేయాలన్నారు. ఒకే రోజు రెండు లక్షల పైన భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణ ంతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనాల పార్కింగ్, తాగు నీరు, స్నానాల ఘాట్లతో పాటు భక్తులకు అవసరమైన వసతి సదుపాయాలన్నీ ఉండేలా ప్లాన్ చేయాలని తెలిపారు. పుష్కరాల ఏర్పాట్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్తో పాటు అందుబాటులో ఉన్న కేంద్ర పథకాలన్నింటితో సమన్వయం ఉండే పనులు గుర్తించి, వాటికి అవసరమైన అనుమ తులు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో పుష్కరాలకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచు కొని పనుల జాబితాను సిద్ధం చేయాలని తెలి పారు. ధర్మపురి పట్టణంలోని గోదావరి నది, గోదావరి ప్రాంత పుష్కర ఘాట్లను, పుష్కర ప్రాంతాలను, రాయపట్నం, కోటిలింగాల పుష్కర ఘాట్లను, పరిశీలించారు. పుష్కరాల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో వైద్య ఆరోగ్య శాఖ, పర్యా టక, పోలీసు శాఖ, నీటి పారుదల, దేవాదాయ శాఖలు సమన్వయంతో పనిచే యాలని ఆదేశిం చారు. ఈ పరిశీలనలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, ఆర్డీవో, ఈఈ లు, డిఈ లు ధర్మపురి దేవస్థాన ఈవో శ్రీని వాస్, ఎమ్మార్వోలు , మున్సిపల్ కమిషనర్, ఎంపిడివోలు, ఏఈలు, సంబంధిత అధికారులు ఉన్నారు.

# నర్సింగాపూర్ రహదారి పై గుంతకు మోక్షం

**సూర్య, వీణవంక**



గోతిలో పడ్డ 'ప్రజా' ప్రాణం...

- పట్టించుకోని పాలకులు..!- నర్సింగాపూర్ ప్రధాన రహదారిపై మృత్యుపాశంలా భారీ గుంత



సూర్య ఎఫెక్ట్

వీణవంక మండలం నర్సింగాపూర్ ప్రధాన రహదారిపై మృత్యుపాశంలా మారిన భారీ గుంతపై సోమవారం 'సూర్య' దినపత్రికలో ప్రచురితమైన కథనం అధికారుల్లో కదలిక తెచ్చింది. "గోతిలో పడ్డ 'ప్రజా' ప్రాణం" శీర్షికతో వెలువడిన వార్తకు యంత్రాంగం వేగంగా స్పందించింది. పత్రికలో వార్త వచ్చిన వెంటనే సంబంధిత అధికారులు రంగంలోకి దిగి, ప్రమాద కరంగా ఉన్న ఆ గుంతను పూడ్చివేసే పనులను ప్రారం భించారు. నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగించే ఈ ప్రధాన రహదారిపై గుంతను సరిచేయడంతో వాహనదారులకు పెను ప్రమాదం తప్పినట్లయింది. పక్షం రోజులుగా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నామని, 'సూర్య' కథనంతో అధికారులు మేల్కొని సమస్యను పరిష్కరించడంపై స్థానికులు, ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# అగ్నికి" ఆహుతైన గోపాల్రావుపేట "పల్లె ప్రకృతి వనం"..

**- పల్లె ప్రకృతి "దుండగుల దుశ్చర్యేనా"?...**

**- పోలీస్ స్టేషన్లో కార్యదర్శి ఫిర్యాదు..**

**సూర్య రామడుగు**



రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలో పల్లె ప్రకృతి వనమును గతంలో ఉన్న మాజీ సర్పంచ్ కర్ర సత్య ప్రసన్నారెడ్డి ప్రభుత్వ నిధులతో పల్లె ప్రకృతి వనమును ఏర్పాటు చేశారు.. కాగా మంగళవారం ఉదయం గ్రామస్తులు అటువైపు వెళ్లేసరికి పల్లె ప్రకృతి వనం అగ్నికి ఆహుతై కనిపించిందని గ్రామస్తులు తెలిపారు. సోమవారం అర్ధరాత్రి పల్లె ప్రకృతి వనమును కొందరు దుండగులు కక్షపూరితంగానే అగ్నికి ఆహుతి చేసినట్లు తెలుస్తోంది.. పల్లె ప్రకృతి వనంలో ఫలాలనిచ్చే కాసిన చెట్లు కొబ్బరి తది తర మొక్కలు తీవ్రస్థాయిలో అగ్నికి ఆహుతి అయ్యాయి. ప్రభుత్వం కేటా యించిన లక్షలాది రూపాయలతో నిర్మించిన పల్లె ప్రకృతి పిల్లలు ఆడుకు నేందుకు పచ్చడి పచ్చదనంతో కళకళలాడేది. మరి ఇటువంటి పచ్చటి పల్లె ప్రకృతి వనమును దుండగులు ఎందుకు కాల్చివేశారు అని గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై గ్రామ కార్యదర్శి శ్రీనివా సును సూర్య ప్రతినిధి వివరణ కోరగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు. పోలీసులు విచారణ జరిపి పల్లె ప్రకృతి వనమును దగ్ధం చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నిర్మించాము... కానీ నిధులివ్వడం లేదు

**- ఏళ్ళు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు**

**సూర్య, రాయికల్**



చిన్నారుల విద్యాభ్యాసం కోసం నిధులు వెచ్చించి, అంగని వాడి భవనం నిర్మాణం చేసి,ఏళ్ళు గడుస్తున్నా ఇప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదని నిధులివ్వడం లేదని మాజీ సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేస్తున్న సంఘటన రాయికల్ మండలం తాట్లవాయి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం గ్రామంలో చిన్నారుల విద్యాభ్యాసం కోసం ఎన్ ఆర్ ఈ జి ఎస్ పథకం క్రింద అంగన్వాడీ భవనం నిర్మాణం చేసి 5ఏళ్ళు పైబడి గడుస్తున్నా, ఇప్పటికి 5లక్షలు రూపాయలు రావాలని అధికారులను ఎన్ని సార్లు అడిగిన పట్టించుకోవడం లేదని మాజీ సర్పంచ్ కొసరి మహేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ బిల్లులు ఇప్పించాలని జిల్లా అధికారులను, మంత్రి ని కోరారు.


# జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో కోట ఇన్స్టిట్యూట్ విద్యార్థుల అగ్రగామి ప్రతిభ

## - మొదటి బ్యాచ్ లోనే జాతీయస్థాయిలో అత్యుత్తమ పర్సంటైల్స్

## - విద్యార్థులను అభినందించిన కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి

**సూర్య, కరీంనగర్**

ఐఐటీ జేఈఈ మెయిన్స్--2026 మొదటి బ్యాచ్, మొదటి విడత పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదల కావడంతో కరీంనగర్‌లోని కోట ఇన్స్టిట్యూట్ విద్యార్థులు జాతీయస్థాయిలో అగ్రగామి పర్సంటైల్స్ సాధించి ప్రతిభ చాటారు. మొదటి బ్యాచ్ నుండే అత్యుత్తమ ఫలితాలు సాధించడం విద్యాసంస్థ ప్రతిష్టను మరింత పెంచిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్‌లోని కోట ఇన్స్టిట్యూట్‌లో ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి మాట్లాడారు. జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో కోట ఇన్స్టిట్యూట్ విద్యార్థులు జాతీయస్థాయిలో అద్భుత ప్రతిభ కనబరచడం ఆనందంగా ఉందన్నారు. ఫలితాల్లో జి. సాయి అక్షిత్ 98.15 పర్సంటైల్, ఏ. స్నేహమాదిరి 96.44, జి. కృతిక 95.19, ఏ. అక్షర్ యాదవ్ 95.18, జి. నిఖిల్ శ్రీ వాస్తవ 94.07, సి.హెచ్. హాస్య రెడ్డి 93.85, టీ. విజయ్ యాదవ్ 90.34 పర్సంటైల్స్ సాధించి ప్రతిభ చాటారు. అదేవిధంగా మరెంతో మంది విద్యార్థులు 90 శాతం పైగా పర్సంటైల్స్ సాధించడం విశేషమన్నారు. మొదటి బ్యాచ్ నుంచే ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతూ ఈ అఖండ విజయాన్ని సాధించామని డాక్టర్ డి. అంజిరెడ్డి తెలిపారు. రెండో విడత జేఈఈ మెయిన్స్‌కు సిద్ధమవుతున్న విద్యార్థులు సీబీఎస్ఈ, ఎస్సెస్సీ పరీక్షలు పూర్తయ్యాక మరింత శ్రద్ధతో చదివి ఇంకా అధిక పర్సంటైల్స్ సాధించాలని సూచించారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత విద్య కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండా కరీంనగర్‌లోనే అత్యుత్తమ శిక్షణ అందించి ఐఐటీ లక్ష్యాలను చేరుకునేలా తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు. ఈ విజయానికి సహకరించిన ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, తల్లిదండ్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల విజయాలతో కోట ఇన్స్టిట్యూట్ మరింత ముందుకు సాగుతుందని, రాబోయే ఫలితాల్లో ఇంకా మెరుగైన ఫలితాలు సాధిస్తామని చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.



# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య - మానకొండూర్:**



తెలంగాణ స్వరాష్ట్ర కలను సాకారం చేసిన ఉద్యమ యోధుడు తెలంగాణ జాతిపిత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ అన్నారు. ఉద్యమ నేత ప్రగతి ప్రదాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరై పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రసమయి మాట్లాడారు. 10 ఏళ్ళ లో కేసీఆర్ చేసిన చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలు తలుచుకుంటున్నారని పేర్కొన్నారు. గ్రామాల్లో కెసిఆర్ జన్మదిన వేడుకలు పండుగలా జరుపుకుంటున్నారని చెప్పారు. కెసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ప్రపంచవ్యాప్తంగా పేరు రాస్తే గత రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రజలను అరిగోశ పెట్టుకుంటున్నారని విమర్శించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను అన్నపూర్ణగా మలిచి, అన్నదాతలకు అపర భగీరథుడు కెసిఆర్ అన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రతి పథకం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజలు కేసీఆర్ మళ్ళీ రావాలని కోరుకుంటున్నారన్నారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గడ్డం నాగరాజు ,ఆయా గ్రామాల సర్పంచులు పదాల సత్యనారాయణ గౌడ్, పారునందికిషన్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, వెన్న అనిల్ కుమార్, తాళ్ల పెల్లి సంపత్, బందారిపెల్లి శ్రీనివాస్ గౌడ్,నాయకులు పిట్టల మధు, నెల్లి మురళి,రామంచ గోపాల్ రెడ్డి,శాతరాజు యాదగిరి, అదప శ్రీనివాస్, గుర్రం కిరణ్,గట్టు శ్రీధర్,బొద్దు రాకేష్ యాదవ్, భూమరాజు శ్రీనివాస్,పురం అనిల్,పిండి సందీప్,తదితరులు ఉన్నారు.

# బేతిగల్‌లో లబ్ధిదారుల ముంగిటకే 'ముఖ్యమంత్రి సహాయనిధి' చెక్కులు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఉత్సాహంగా సాగింది. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు, యువ నాయకులు స్వయంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి చెక్కులను అందజేశారు. అనారోగ్య కారణాలతో ఇబ్బంది పడుతూ ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఎమ్మెల్యే చొరవతో మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా, వారి ముంగిటకే వెళ్లి సాయాన్ని అందించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు సిలువేరు విజయ్, పొన్నాల రాజేష్, మడ్డి ప్రశాంత్, పల్లెర్ల అఖిల్, సిలువేరు రంజిత్, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తులకు ప్లేట్ల పంపిణీ

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో అమావాస్య అన్న ప్రసాద వితరణకు హాజరయ్యే భక్తులకు స్టీల్ ప్లేట్లను మంగళవారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గంగిశెట్టి జగదీశ్వర్, దేవస్థానము చైర్మన్ కస్తూరి నరేంద్ర చారి, ప్రధాన కార్యదర్శి నాగరాజు, మునిగంటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని కి ఘన సన్మానం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపాలిటీ నూతన చైర్మన్ రొంటాల సుహాసిని ని జామే మసీద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్ మెంట్ కమిటీ, బిసి ఆజాది ఫెడరేషన్ ల ఆధ్వర్యంలో వేరువేరుగా ఘనంగా సన్మానించారు. ఆమెకు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఆమె పదవీ కాలంలో హుజురాబాద్ మున్సిపాలిటీ మంచి అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని మసీద్ ఈద్గా తదితర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పండగ కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జామే మసీద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్ మెంట్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ అబ్దుల్ అజీమ్, మహమ్మద్ మురద్ హుస్సేన్, మిర్జా ఇమ్రాన్, బిగ్ అబిద్ జుబేర్ సల్మాన, కాంగ్రెస్ నాయకులు బండ నవీన్, అబ్దుల్ హలీం, బిసి ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు సందెల వెంకన్న, నాయకులు ఇప్పకాయల సాగర్, పంజాల తిరుపతి గౌడ్, నడిగోటి రమేష్, మమునూరి ప్రవీణ్ కుమార్, కొలిపాక క్రాంతి కుమార్, కొత్తూరి జీవన్, చిట్యాల భాను, ములుగు సతీష్, కందుకూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# మక్తపల్లిలో వాగేశ్వరి ఇంజనీరింగ్ కాలేజ్ సేవా శిబిరం

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం మక్తపల్లి గ్రామంలో వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరం మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మక్తపల్లి గ్రామ సర్పంచ్ గాండ్ల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ..."సమాజ సేవను తమ బాధ్యతగా భావించి, వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు మక్తపల్లి గ్రామాన్ని అభివృద్ధి కార్యక్రమ కోసం ఎంచుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం జాతీయ ఉత్తమ వాలంటీర్ అవార్డు గ్రహీత కొండ రవియాదవ్ మాట్లాడుతూ, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ల బాధ్యతలను వివరించారు. తన ఉత్తేజకరమైన పాటలు మరియు ప్రసంగంతో వాలంటీర్లలో స్ఫూర్తిని నింపారు. సేవా రంగంలో వాలంటీర్ల ప్రాధాన్యత ఎంత కీలకమో ఉదాహరణలతో వివరించారు. ఈ కార్యక్రమంలో వాగేశ్వరి విద్యాసంస్థల డైరెక్టర్ సిహెచ్. ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో సేవా భావాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పి. వంశి, వార్డు మెంబర్ బి. వంశి, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆర్.సాయినాథ్, కళాశాల అధ్యాపకులు మరియు పెద్ద సంఖ్యలో వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారం రోజుల పాటు సాగే ఈ శిబిరంలో గ్రామ శుభ్రత, ఆరోగ్య అవగాహన వంటి పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# మహిమ్మాయి దేవి ఆలయంలో మాఘ అమావాస్య పూజలు

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం ఎలగందుల గ్రామంలో గల అతి పురాతన, మహిమాన్వితమైన శ్రీశ్రీశ్రీ మహమ్మాయి దేవి ఆలయంలో మాఘ మాస అమావాస్య సందర్భంగా మంగళవారం రోజున అశేష భక్త జన సమూహం మధ్య అంగరంగ వైభవంగా అమావాస్య మాస పూజా మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించగా, మహిళల కోసం సుహాసిని శ్రీ చక్ర కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ అధ్యక్షులు గుండోజు లక్ష్మణ్ చారి గారి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు చిలుకూరి తిరుపతాచార్యులు, ఉపాధ్యక్షులు గజ్జెల హరిహర చారి, కోశాధికారి నాగార్జున చారి, కార్యదర్శి కడార్ల సుమన్ కుమార్ తదితర కార్యవర్గ సభ్యులు మరియు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు.

# పాఠశాలల్లో అంతర్గత మార్కుల తనిఖీలు

**సూర్య, హుజురాబాద్**

2025 - 26 విద్యా సంవత్సరంలో పదవ తరగతి వార్షిక పరీక్షలు రాయబోయే విద్యార్థుల అంతర్గత మార్కులను మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని వివిధ పాఠశాలల్లో తనిఖీ బృందాలు సందర్శించి పరిశీలించారు. ప్రతి ఏడాది పదవ తరగతి వార్షిక పరీక్షలు రాయబోయే విద్యార్థుల అంతర్గత (ఇంటర్నల్) మార్కులను ఆయా పాఠశాలలకు వెళ్లి తనిఖీలు నిర్వహించి అనంతరం వాటిని బిఎస్ఈ తెలంగాణ అప్ లోడ్ చేసుకునే అవకాశం ఇస్తారు. ఈ నేపథ్యంలో హుజురాబాద్ మండలంలోని మొత్తం 27 పాఠశాలలను తనిఖీ బృందాలు సందర్శిస్తూ విద్యార్థులు వ్రాసిన పుస్తకాల కాపీలను తనిఖీలు చేస్తారు. వారికి ఉపాధ్యాయులు వేసిన మార్కులు పరిశీలించి ఏమైనా సలహాలు, సూచనలు ఇస్తారు. మొత్తం పాఠశాలలను తనిఖీ చేయడానికి మండలంలో నాలుగు బృందాలను ఏర్పాటు చేసినట్లు హుజురాబాద్ ఎంఈఓ బి. శ్రీనివాస్ తెలిపారు. ఈ బృందంలో ఒక జిహెచ్ఎం, ఇద్దరూ సబ్జెక్టు టీచర్లు ఉంటారని, వీరు మరో రెండు రోజుల పాటు అన్ని పాఠశాలలను తనిఖీ చేయడం పూర్తవుతుందని ఆయన తెలిపారు.



# కట్ట రాంపూర్ డివిజన్ అభివృద్ధికి సహకరించండి

## - 10వ డివిజన్ కార్పొరేటర్ కొమరయ్య సొగాని

**సూర్య కరీంనగర్**

కట్ట రాంపూర్ నుండి ప్రజాశీర్వాదంతో ఎన్నికైన కొమరయ్య సొగాని స్థానిక డివిజన్ ప్రజా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ తనను గెలిపించిన డివిజన్ ప్రజలకు,కార్యకర్తలకు,వివిధ కుల సంఘాల పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.కరీంనగర్ పట్టణ ప్రజలు సొగాని కొమరయ్య మేయర్ అవుతారని ఆశించారు కానీ అనివార్య కారణాల వల్ల కాలేకపోయారు తాను ఏమాత్రం కుశించేది లేదని తాను శక్తివంచన లేకుండా డివిజన్ అభివృద్ధితో పాటు కరీంనగర్ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అలాగే స్మార్ట్ సిటీగా కరీంనగర్ అభివృద్ధి చెందుతున్న దశలో రాంపూర్ డివిజన్ మాత్రం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు.అధ్వానంగా మారిన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సరఫరాలో ఇబ్బందులు, లైటింగ్ లాంటి సమస్యలతో డివిజన్ ప్రజలు నిత్యం చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు.దీనికై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి అధికంగా నిధులను కేటాయించి డివిజన్, కరీంనగర్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు.సమావేశంలో కార్పొరేటర్ కొమరయ్యని ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు , వివిధ కుల సంఘాల పెద్దలు,



ఆత్మీయులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో డివిజన్ కార్యకర్తలు, అభిమానులు, ఆత్మీయులు, మిత్రులు శ్రేయోభిలాషులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీ నుంచి మోదిగంపల్లి సురేష్‌కు డాక్టరేట్

**సూర్య కరీంనగర్**



గవర్నమెంట్ ఉమెన్స్ డిగ్రీ కళాశాల ఫిజిక్స్ అధ్యాపకుడు మోదిగంపల్లి సురేష్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. "డెవలప్మెంట్ ఆఫ్ ఫీజోఎలక్ట్రిక్ అండ్ ఫెర్రోఎలక్ట్రిక్ మెటీరియల్స్ ఫర్ సెన్సార్ అప్లికేషన్స్" అంశంపై, ఉస్మానియా యూనివర్సిటీ అదనపు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా. కె. సాధన పర్యవేక్షణలో ఆయన పరిశోధన పూర్తి చేశారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామానికి చెందిన సురేష్, మోదిగంపల్లి దేవయ్య--విజయ దంపతుల కుమారుడు. ప్రాథమిక విద్య చెప్యాలలో, ఇంటర్మీడియట్ రెసిడెన్షియల్ మేడిపల్లిలో, డిగ్రీ కరీంనగర్ ఎస్.ఆర్.ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో పూర్తి చేసి, ఎంఎస్సీ ఫిజిక్స్, బీఈడీ ఉస్మానియా యూనివర్సిటీలో అభ్యసించారు. అనంతరం పీహెచ్‌డీ ప్రవేశం పొందారు.ఈ విజయంతో ఆయన సహచరి లలిత, పిల్లలు హద్విత‌సూర్య, ప్రిషసూర్య, కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ రూరల్ పోలీసులు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా బొమ్మకల్ గ్రామంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం సాంబయ్య పల్లి గ్రామానికి చెందిన దొంగల శ్రీనివాస్, గొల్లపల్లి గ్రామానికి చెందిన అనిల్ అనువారు మానేరు నది నుండి ఇసుకను దొంగలించి తమ ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తుండగా ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద రూరల్ పోలీసులు పట్టుకున్నారు, నిందితులపై కేసు నమోదు చేసి అట్టి ట్రాక్టర్లను సీజ్ చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్టుకు పంపనైనది. ఇటీవల అక్రమ ఇసుక రవాణా చేస్తూ పట్టుబడిన నగునూరు గ్రామానికి చెందిన బోదాసు అచ్యుత్,బొమ్మకల్ గ్రామానికి చెందిన నేరెళ్ల శ్రీనివాస్ అను వారిని కరీంనగర్ రూరల్ తహసిల్దార్ ముందు హాజరుపరచి లక్ష రూపాయలకు పూచికత్తుపై బైండోవర్ చేయడం అయినది.ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

## చత్రపతి శివాజీ జయంతి పోస్టర్ ఆవిష్కరణ .

**సూర్య రామడుగు**



చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా రామడుగు మండలం గోపాలరావు పేట గ్రామంలో మంగళవారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగాపోస్టర్ ను గ్రామ శివాలయ ఆవరణలో ముఖ్య అతిథిగా ఉప సర్పంచ్ బుర్ర నరేష్ గౌడ్ మాజీ ఎంపీటీసీ ఎడవల్లి నరేందర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోఆలయ గౌరవ అధ్యక్షులు దొనపాటి సీతారాం రెడ్డి ముదిగంటి రాజి రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ నార్ల రమేష్ శివాజీ మహారాజ్ వ్యవస్థాపకుడు పల్లెర్ల శేఖర్ నేచర్ యూత్ క్లబ్ అధ్యక్షులు కాసారపు పరుశురాం గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు కాసారపు బుచ్చిరాములు గౌడ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## రామడుగులో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు.

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో...**

**సూర్య రామడుగు**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం రామడుగు మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద వద్ద బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట్ల జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలోకేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎండి మోయిజ్ బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డిమాజీ ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి మాజీ మండలాధ్యక్షుడు జుపాక కరుణాకర్ మాజీమార్కెట్ చైర్మన్ మామిడి తిరుపతి గంట్ల రవీందర్ రెడ్డి నాయకులు గునుకొండ అశోక్ బండారి ప్రవీణ్ జాడి లక్ష్మణ్ గుడ్ల శేఖర్ మాజీ సర్పంచులు చాడ శేఖర్ రెడ్డి జూపాక మునిందర్ ఒంటెల అమర్ రెడ్డి చాడ ప్రభాకర్ రెడ్డి పంజాల జగన్మోహన్ గౌడ్ ఊకంటి చంద్ర రెడ్డి జవ్వాది శేఖర్ చిలుముల ప్రభాకర్ మాజీ ఎంపీటీసీ ఎడవల్లి పాపిరెడ్డి నాయకులు నాగి శేఖర్ పూదూరి మల్లేశం తడాగొండ అజయ్ తడాకొండ రాజు కొడిమ్యాల రాజేశం ఎల్లా జగన్ రెడ్డిశనిగారపు అనిల్ శనిగారపు అర్జున్ చెన్నూరు శ్రీకాంత్ రెడ్డి చిరుత అంజయ్య మామిడి నరసయ్యఆరేపల్లి ప్రశాంత్ పెసరి రాజమౌళి కలిగటి మునీందర్ ములుగురు తిరుపతి గునుకొండ తిరుపతి మామిడిపల్లీ సాయి పెగడ శ్రీనివాస్ కొత్తూరు నారాయణ బత్తిని శ్రీనివాస్ బత్తిని తిరుపతి ఎండి కాసిం మినుకుల తిరుపతి గడ్డం మోహన్ కొత్తూరు మహేష్,చిమ్మళ్ళ శంకర్ నాగరాజు శ్రీనివాస్ హరీష్ శ్యామ్ గోపి తదితరు నాయకులు పాల్గొన్నారు.

## "పది" ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి.

**- పదవ తరగతి విద్యార్థులకు విజయోస్తు..లి**

**- మ్యాక్స్ ఫౌండేషన్ చైర్మన్ మహేష్.**

**- మ్యాక్స్ ఫౌండేషన్ సహకారంతో యువజన అవార్డు గ్రహీత గజ్జెల అశోక్ ఆధ్వర్యంలో....**

**సూర్య రామడుగు**



రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలో మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలలో ఉత్తీర్ణత సాధించడం ఎలా మానసికంగా ఒత్తిడిని జయించడం ఎలా' అనే అంశాల పైన వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులు వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ విజయరఘురామరాజు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి మాక్స్ ఫౌండేషన్ చైర్మన్ మహేష్ మాట్లాడుతూ పదో తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించాలని విద్యార్థులకు సూచనలు అందించారు. అనంతరం విద్యార్థులకు పరీక్షల ప్యాడ్లు పెన్స్ అందించి అల్ ది బెస్ట్ చెప్పారు.ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు యువజన అవార్డు గ్రహీత గజ్జెల అశోక్ కుమార్ పద్మశాలి సంఘంజిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక కమలాకర్ గజ్జెల నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేయాలి .

**- గెజిటెడ్ హెచ్ఎం కె.రాజమౌళి.**

**సూర్య రామడుగు**



ఉపాధ్యాయులు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేయాలని వెదిర గెజిటెడ్ హెచ్ఎం కె.రాజమౌళి అన్నారు. రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్లో పదో తరగతి విద్యార్థుల సీసీఈ బుక్స్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతర, సమగ్ర మూల్యాంకనం అనేది విద్యార్థుల విద్యా, సహ-విద్యాంశాల సమగ్ర వికాసాన్ని అంచనా వేసే ఆధారితమని, సీసీఈ విధానంతో బట్టీ చదువులను తగ్గించి, ఏడాదంతా చిన్న చిన్న పరీక్షలు, నిత్యకృత్యాల ద్వారా నిరంతరం మూల్యాంకనం చేస్తూ విద్యార్థులపై వార్షిక పరీక్షల ఒత్తిడిని తగ్గిస్తుందన్నారు. విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించి, సమగ్ర వికాసానికి, సృజనాత్మకతకు తోడ్పడుతుందన్నారు. ఈ విధానం కేవలం మార్కుల కోసం కాకుండా విద్యార్థి నిజమైన అభ్యాసం, పెరుగుదలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్యక్రమంలో టీం మెంబర్లు కె.దయాకర్ ఎం.వనజాదేవి, స్కూల్ హెచ్ఎం ఉప్పుల శ్రీనివాస్ కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం టీచర్స్ పాల్గొన్నారు.



## గునుకుల కొండాపూర్‌లో ఉపాధి హామీ పనుల ప్రారంభం

**సూర్య గన్నేరువరం**

గునుకుల కొండాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ మరియు ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకం పేదల జీవనోపాధికి ఎంతో దోహదపడుతోందని తెలిపారు. ఉపాధి రోజులను 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచడం ద్వారా కూలీలకు మరింత భరోసా కల్పించిందన్నారు.ప్రతి ఉపాధి కూలీ తప్పనిసరిగా జాబ్ కార్డు, లేబర్ కార్డు తీసుకుని పనులు సక్రమంగా నిర్వహించుకోవాలని సూచించారు. గ్రామ అభివృద్ధి కోసం గ్రామపంచాయతీ తీర్మానాలతో ఉపాధి పనులను సమర్థవంతంగా అమలు చేస్తామని చెప్పారు. మండల అభివృద్ధి కోసం ఎంపీడీవో నిరంతరం కృషి చేస్తున్నారని, గ్రామాల్లో ఉపాధి పనుల పురోగతిని ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్షిస్తున్నారని తెలిపారు.గునుకుల కొండాపూర్ గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని త్వరలో చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. గ్రామ అభివృద్ధికి గ్రామ పెద్దల సహకారం అవసరమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, గ్రామపంచాయతీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు ఉపాధి కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం

**- డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు**

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ నగరపాలక సంస్థలో బీజేపీకి అధిక స్థానాలు కట్టబెట్టిన నగర ప్రజలకు డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం గోదాంగడ్డలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, పార్టీ విజయానికి తోడ్పడిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. నూతన మేయర్ కోలగాని శ్రీనివాస్కు శుభాకాంక్షలు తెలియజేశారు. నగరపాలక సంస్థ ద్వారా ప్రజల శ్రేయస్సు కోసం ఆదర్శవంతమైన పాలన అందిస్తామని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతామని చెప్పారు. కరీంనగర్ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు ప్రజా తీర్పును వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శిస్తూ, ఎన్ని అడ్డంకులు వచ్చినా ప్రజల మద్దతుతో ముందుకు సాగుతామని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి.

## - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సూర్య, కోనరావుపేట**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో ఎలాంటి జాప్యం ఉండకూడదని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలో ఏనుగుల భగవాన్ రెడ్డి, నిమ్మపల్లి గ్రామంలో విక్కుర్తి రేణుక నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పురోగతిని స్థలంలోనే సమీక్షించి, లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మండలానికి మొత్తం 577 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, అందులో 460 ఇండ్లకు ముగ్గు పోయినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం 401 ఇండ్లు బేస్‌మెంట్ దశలో, 325 ఇండ్లు గోడల దశలో, 287 ఇండ్లు స్లాబ్ లెవెల్ వరకు పూర్తి అయ్యాయని వివరించారు. ముగ్గు పోసినప్పటికీ పనులు ప్రారంభించని లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలు ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. బేస్‌మెంట్ దశలో ఉన్న ఇండ్లు గోడల దశకు, గోడల దశలో ఉన్నవి స్లాబ్ దశకు, అక్కడి నుంచి తుది పనులు పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సమర్థంగా వినియోగించుకోవాలని, నిర్మాణ సామగ్రి, ఇటుకలు, సిమెంట్ తదితరాలు సరైన ధరలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మేస్త్రీలు, వడ్రంగి తదితర కార్మికులతో సమన్వయం చేసి పనుల్లో అంతరాయం రాకుండా చూడాలని చెప్పారు. లబ్ధిదారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, ఎదురవుతున్న ఇబ్బందులను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ స్నిగ్ధ, హౌసింగ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.



## మిషన్ భగీరథను సందర్శించిన ట్రైన్ డిపిఓ

**సూర్య, ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామ శివారులో ఉన్న మిషన్ భగీరథ వాటర్ గ్రేడును మంగళవారం శిక్షణ డిపిఓ రేవంత్ సందర్శించారు. భగీరథ గ్రిడ్ వద్ద ఎక్కడ నుంచి నీళ్లు వస్తున్నాయి ఏ విధంగా ఫిల్టర్ అవుతున్నాయి రోజు ఎన్ని లక్షల నీళ్లు ఫిల్టర్ అవుతున్నాయి ఫిల్టర్ అయిన నీళ్లు మోటార్ పంపుల ద్వారా గుట్టపై ఉన్న వాటర్ ట్యాంకు పంపించి జగిత్యాల జిల్లాలోని మున్సిపాలిటీలకు. గ్రామాలకు పంపిస్తున్నట్లు భగీరథ ఏఈ మల్లేశం ట్రైని డిపిఓ రేవంత్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిప్ప గణేష్. భగీరథ ఏయి మల్లేశం పంచాయతీ కార్యదర్శులు రవళి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగామాజీ సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు.

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం,భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మున్సిపల్ చైర్మన్ కటుకం రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించడంలో కీలకపాత్ర వహించిన కెసిఆర్ సేవలు ఎనలేనివని కొనియాడారు. ఆయన ముఖ్యమంత్రిగా చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్ కుమార్,మండల అధ్యక్షులు బర్కం మల్లేష్, నాయకులు మారంపల్లి సాయి కుమార్,వివిధ గ్రామాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా జీవన్ ఇండియా

**సూర్య సిరిసిల్ల టౌన్**




రాజన్న సిరిసిల్ల జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జీవన్ ఇండియా ఎన్నికయ్యారు. క్రైస్తవ సమాజం అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా జీవన్ ఇండియా,ఉపాధ్యక్షులుగా దెవయ్యా,ప్రధాన కార్యదర్శిగా రాజేష్,సహాయ కార్యదర్శి సుంకే జోసఫ్,కోశాధికారిగా ప్రభుదాస్, ప్రోగ్రాం ఆర్గనైజర్ దేవానంద్,ప్రేమ్ కుమార్,ఈసీ మెంబర్ అహరోన్, యెషయా బాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ క్రైస్తవ సమాజాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని మండలాల పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు పాల్గొన్నారు.

## కేసీఆర్ జన్మదిన వేడుకలు..

**.సూర్య, గొల్లపల్లి**



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని కేసీఆర్ తెలంగాణ ఉద్యమ ప్రస్థానం, త్యాగాలు, పోరాటాన్ని స్మరించుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధన కోసం కేసీఆర్ ఎన్నో కష్టాలు ఎదుర్కొని, జైలుకు వెళ్లి, రాజకీయ జీవితాన్ని త్యాగం చేసి ప్రజల కోసం పోరాడారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కేసీఆర్, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ దేశానికే ఆదర్శంగా నిలిపారని తెలిపారు. కేసీఆర్ పాలనలో 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు, రైతుబంధు పథకం ద్వారా రైతులకు ఆర్థిక భరోసా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాల అమలుతో పేదల జీవితాల్లో గణనీయమైన మార్పు వచ్చిందన్నారు. అదేవిధంగా కొత్త జిల్లాల ఏర్పాటు, మెడికల్ కాలేజీలు, రహదారులు, సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రం సమగ్రాభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యూత్ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన కేసీఆర్ నాయకత్వంలో యువత చదువుతో పాటు రాజకీయాల్లోనూ ముందుకు వచ్చి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ తెలంగాణ అభివృద్ధికి రూపకర్త అని, భవిష్యత్తులో కూడా ఆయన నాయకత్వమే రాష్ట్రానికి దిక్సూచి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమమే లక్ష్యంగా సాగిన కేసీఆర్ పాలన

### - ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

### - కేక్ కట్ చేసి స్వీట్స్ పంచిన బిఆరెస్ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**సూర్య గంగాధర**

తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ అని సంక్షేమ మే లక్ష్యంగా గత పాలన కొనసాగిందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. కేసీఆర్ జన్మదిన వేడుకలను గంగాధర మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ పాల్గొన్నారు. ఈసందర్బంగా సుంకె మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధకుడుగా కీర్తి గణించిన మహోన్నత వ్యక్తి కేసీఆర్ అని, ప్రజా రైతు సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ పాలన కొనసాగిందని,దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన మహోన్నతుడుగా చరిత్ర సృష్టించిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. ఈకార్యక్రమంలో బిఆరెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## క్రీడలు నేహ భావాన్ని పెంపొందిస్తాయి

### - డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జైపాల్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని డిప్యూటీ డిఎమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో గల మైదానంలో ఎక్స్ స్పోర్ట్స్ తెలుగు యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న క్రికెట్ టోర్నమెంట్ 2026 సీజన్ వన్ ముగింపు సందర్భంగా ముఖ్యఅతిథిగా డా. జయపాల్ రెడ్డి పాల్గొని విన్నర్ రన్నర్ కి మెమొంటోస్ ప్రజెంట్ చేశారు. ఈ టోర్నమెంట్ కి మెయిన్ స్పాన్సర్ గా సాయి గణేష్ హాస్పిటల్ , వృతిన్ టీవీఎస్, ఉన్నారు. దీనికి ఆర్గనైజర్ గా మామిడాల వెంకటేష్, బాసిటి రాజేష్ పాల్గొన్నారు

## అమెరికాలో ఘనంగా కెసీఆర్ జన్మదిన వేడుకలు



**సూర్య, వేములవాడ**

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను అమెరికాలోని ఆస్టిన్ నగరంలో ఘనంగా నిర్వహించారు. వేములవాడ పట్టణానికి చెందిన ఎన్ఆర్ఐ కలకుంట్ల శ్రవణ్‌రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగు సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ ఎన్నారై నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అలాగే సేవా కార్యక్రమాల్లో భాగంగా రక్తదాన శిబిరాలు నిర్వహించి పలువురు రక్తదానం చేశారు. కార్యక్రమంలో గౌరినేని భరత్ కుమార్, దూడాల వెంకట్ గౌడ్, పొన్నాల శ్రీనివాస్, వివేక్ రెడ్డి,అరుణ్ రావు, చరణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ ను సన్మానించిన ఏఐటీయూసీ నాయకత్వం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 41వ వార్డు లో గెలుపొందిన సీపీఐ అభ్యర్థి మార్కాపూరి సూర్యను ఏ.ఐ.టీ.యూ.సీ సెంట్రల్ సెక్రటరీ, సీపీఐ మండల కార్యదర్శి జూపాక రామచందర్ ఆధ్వర్యంలో కే.ఎల్. మహేంద్ర భవన్ లో సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గౌతమ్ గోవర్ధన్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు గారు, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బండారి కాంతి, బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సీ రెడ్డి గారు, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ డిటీరావు, ఆర్గనైజ్ సెక్రెటరీ మల్లేష్ ,రంజిత్ , ఏ.ఎల్.పి ఫిట్ సెక్రెటరీ గంగాధర్, పెట్ సెక్రెటరీ శ్రీనివాస్ గారు, మీడియా ఇన్చార్జ్ పరిపూర్ణ చారి, ఓసీపీ-2 అసిస్టెంట్ పిట్ సెక్రటరీ సంపత్ గారు, ప్రజానాట్యమండలి ఏజ్జ రాజయ్య గారు, బ్రాంచ్ అడ్వాజర్ రాజేందర్ పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్..

### - ప్రారంభించిన సర్పంచ్..

**సూర్య మెట్‌పల్లి రూరల్:-**



పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రభుత్వం చేపట్టిన స్నాక్స్ కార్యక్రమాన్ని మండలంలోని వెల్లుల్ల జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల లో మంగళవారం సర్పంచ్ గూడూరు తిరుపతి ప్రారంభించారు. పదవతరగతి పరీక్షల సమయంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారని విద్యార్థులు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం సాయంత్రం స్నాక్స్ కార్యక్రమాన్ని చేపట్టిందని. పరీక్షలు పూర్తయ్యే వరకు స్నాక్స్ అందిస్తామని ఆయన తెలిపారు. ఆయన వెంట హెడ్మాస్టర్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య కోనరావుపేట**

బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మాల్యాల దేవయ్య ఆధ్వర్యంలో కోనరావుపేట మండలం కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ ప్రాంతాన్ని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో ఉద్యమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షాన పోరాడుతుందని అన్నారు. పదవులను తృణప్రాయంగా త్యజించి, ఆమరణ నిరాహార దీక్ష చేసి, చావు నోటి వరకు వెళ్లి ప్రత్యేక



తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. 2014 లో అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. కేసీఆర్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల కలలు సాకారం కావాలంటే రాబోయే రోజుల్లో కేసీఆర్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలని కోరారు. కేసీఆర్ భగవంతుడి ఆశీర్వాదం తో నిండు నూరేళ్లు ఆయురోగ్యాలతో ఉండాలని ఆకాక్షించారు. కేసీఆర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మాజీ ఎంపిపి చంద్రయ్య గౌడ్, సర్పంచ్ బొజ్జ మల్లేశం, ఉప సర్పంచ్ కట్లే బీరయ్య, ప్యాక్స్ వైస్ చైర్మన్లు భూమిరెడ్డి, కాశావేని మహేష్, డైరెక్టర్ జవ్వాజి దేవయ్య గౌడ్, మాజీ సర్పంచులు గోపు పర్శరాములు, మంతెన సంతోష్, వంశీ రావు, యూత్ నాయకులు జీవన్ గౌడ్, శివతేజ రావు, నాయకులు దొంతరవేణి శ్రీనివాస్ గౌడ్, రత్నాకర్ రెడ్డి, బొల్లారం తిరుపతి, అరె మహేందర్, మాసం సుమన్, పొన్నం పర్శరాములు గౌడ్, కాసర్ల రాజు, ఉత్తేమ్ శ్రీనివాస్, మస్తాన్, కేటీఆర్ సేన అధ్యక్షుడు మాసం అన్వేష్, సోషల్ మీడియా ఇంచార్జి మదాసు భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



## తడగొండలో కెసిఆర్ జన్మదిన వేడుకలు..

**సూర్య బోయినపల్లి..**

మండలం తడగొండ లో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కట్ట నర్సింగం ఆధ్వర్యంలో తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు మంచి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధికి కేసీఆర్ చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కట్ట జగదీష్ వర్ధన్ , బుర్ర రాజు, కట్ట ప్రవీణ్ , బి ఆర్ ఎస్ నాయకులు కట్ట లింగయ్య,,బుర్ర కనుకయ్య,బొడ్డు రమేష్,చేపూరి మహిపాల్, మూదం కమలాకర్,కట్ట మున్నరాజు,పొన్నం తిరుపతి బి ఆర్ ఎస్ నాయకులు , యువకులు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హాండ్స్ సహకారంతో నిరుపేదలకు నిత్యవసర సరుకుల పంపిణీ

**- లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో హెల్పింగ్ హాండ్స్ కమాన్ పూర్ వారి సహకారంతో లైన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యవసర సరుకుల పంపిణీ మంగళవారం నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కమాన్‌పూర్ మండలంలో మొత్తం 200 నిత్యవసర సరుకుల కిట్లు పంపిణీ చేయగా, అందులో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ విజ్ఞప్తి మేరకు 10 కిట్లు వారు ఇవ్వగా వారిని క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ చేతుల మీదుగా కల్వచర్ల లో లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ పండుగల సమయంలో సమాజంలోని నిరుపేదలకు చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి బాధ్యతని, చిన్న సహాయం కూడా వారి జీవితాల్లో పెద్ద మార్పు తీసుకురాగలదన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. విజ్ఞప్తి చేయగానే స్పందించి పదికిట్లు ఇచ్చిన హెల్పింగ్ హాండ్స్ టీం వారికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే లబ్ధిదారులు హెల్పింగ్ హాండ్స్, లయన్స్ క్లబ్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్ ,ఒరే సదయ్య, మేకల ఓదెలు,వార్డు సభ్యులు గోనె రాము,శ్రీకాంత్,హరీష్,సరోజన,గణేష్ ,కొమురయ్య, వెంకన్న, క్లబ్ సభ్యులు, గ్రామ పెద్దలు,స్థానికులు పాల్గొన్నారు.





## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య రుద్రంగి**

తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను రుద్రంగి మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ గంగం స్వరూపరాణి, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ఆవరణలో కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి నాయకులు సంబురాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రధాత, అపర భగీరతుడు, రైతు పక్షపాతి నిరంతరం ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,వారు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్ర శంకర్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ పీసరిభూమయ్య, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంటెరెడ్డి, నాయకులు గంగం మహేష్, ఉప్పులూటి గణేష్, చెప్యాల గణేష్, మాడిశెట్టి ఆనందం, బోయిని చంద్రయ్య, దుబ్బ రవి, అల్లూరి గంగారెడ్డి, దయ్యాల రాణి, కాదాసు లక్ష్మణ్, గొల్లెం నర్సింగ్, దయ్యాల నారాయణ, ఎనుగు రాజు, గెంటే ప్రశాంత్, లక్కాకుల రమేష్, సాగర్, నరేష్, గంగారెడ్డి, మణిదీప్, విజయ్, నరేంధర్, మల్లేశం, చారీలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఈ నెల 15 న జరిగిన హత్య కేసులో నిందితులు ఇద్దరిని మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు డిఎస్పీ రఘు చందర్ తెలిపారు. జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. జగిత్యాల రూరల్ మండలం పోరండ్లకు చెందిన మృతుడు బోరె విశ్వనాథ్ మేడిపల్లి మండలం పొరుమల్లకు చెందిన ఓ వివాహితతో వివాహేతర సంబంధం పెట్టుకొని జగిత్యాల పట్టణం లో గల సాయిరాం నగర్ బైపాస్ రోడ్ లో ఓ ఇల్లు అద్దెకు తీసుకొని నివాసం ఉంటుండగా వివాహిత భర్త ఆలకుంట గంగాధర్, తండ్రి: గంగరాజు, బోదసు తిరుపతి తో కలిసి పథకం ప్రకారం ఆటోలో వెంబడించి కర్రతో విశ్వనాథ్ తల పై విచక్షణ రహితంగా దాడి చేసి చంపారు. వివాహిత పై కూడా దాడి చేయగా ఆమె కు గాయలతో అక్కడనుండి తప్పించుకున్నది. మృతుని తండ్రి బోరె చంద్రయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇన్స్పెక్టర్ పీ.కరుణాకర్ కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేశామన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు...

**- క్యాలెండర్ ఆవిష్కరణ**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు సామల్ల దేవరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో, పిట్టల లింబాద్రి ,బోడాపృద్వి, తిరుపతి, సుధీర్, ఎల్లయ్య కాంతయ్య, దేవేందర్ , గోవర్ధన్,రాజం ,బిఆర్ఎస్ యూత్ నాయకులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కొబ్బరి కాయలు పూజ సామాగ్రి అమ్మకంపై బహిరంగవేలం

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల సందర్భంగా కొబ్బరికాయల అమ్మకం,పూజసామాగ్రి కొబ్బరి ముక్కలు పోగు చేయుటకు సీల్డ్ టెండర్ నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఫిబ్రవరి 18న బుధవారం ఉదయం 10 గంటలకు దేవస్థాన ప్రాంగణంలో నిర్వహించే సీల్డ్ టెండర్ ప్రక్రియకు ఆధార్ కార్డ్, 100రూపాయల బాండ్ పేపర్ తో హాజరుకావాలని సూచించారు. టెండర్ కాలపరిమితి ఒక సంవత్సరం పాటు అమల్లో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. దేవస్థానం ఆదాయ వనరులను పెంపొందించే దిశగా ఈ టెండర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొబ్బరికాయలు, పూజా సామాగ్రి అమ్మకానికీ లైసెన్స్ కొరకు ధరావత్ రెండు లక్షల రూపాయలు, కొబ్బరి ముక్కలు ప్రాగు చేసుకొనుటకు ధరవత్తు లక్ష రూపాయలుగా నిర్ణయించడం అయినదని రామారావు తెలిపారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు

**సూర్య చొప్పదండి**



చొప్పదండి పట్టణంలో గత 30 సంవత్సరాలుగా వతన్ హోటల్ లో పనిచేసుకుంటూ జీవిస్తున్న విశ్వనాథ్ మంగళవారం రోజున మరణించారు.. విశ్వనాథ్ కు నా అనేవారు ఎవరు లేకపోవడంతో కరీంనగర్ జిల్లా హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు కొట్టే చందు ఆర్థిక సహాయంగా 2500 రూపాయలు ఇచ్చి అంతిమయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో రెండో వార్డ్ కౌన్సిలర్ కొట్టే అశోక్ , సింహాచలం ప్రభాకర్ , 13వ వార్డు కౌన్సిలర్ జిట్ట కుమార్ , కాజుద్దీన్ , గుంటి శ్యామ్, రామకృష్ణ సేవ సమితి చెట్ల రామ్ , వతన్ అబీద్, పెద్ది బక్కయ్య, సురేష్,, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు..

**సూర్య మల్యాల**



తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు సందర్భంగామల్యాల మండలం మద్దుట్ల గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు మంగళవారం కేక్ కట్ చేసి టపాకాయలు పేల్చి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సింగల్ విండో చైర్మన్ మధుసూదన్ రావు ఉపసర్పంచ్ ఎదులాపురం రాజు బిఆర్ఎస్ నాయకులు తిరుపతి గౌడ్ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామ ప్రజలు సమస్యల పరిష్కారమే నా ప్రథమ కార్తవ్యం...!

**- ముస్త్యాల గ్రామ సర్పంచ్ సుంకరి మహేందర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



గ్రామ ప్రజల సమస్యలను సమయానుసారం పరిష్కరించడం నా ప్రధాన కథవ్యమని ముస్తాడ గ్రామ సర్పంచ్ సుంకర మహేందర్ అన్నారు. ముస్త్యాల గ్రామంలో రైతులు పంట పొలాలకు నీళ్లు రాక ఎదుర్కొంటున్న సమస్యను ఆర్ జీ.వన్ జి.ఎం లలిత్ కుమార్ ను కలిసి సమస్య చెప్పడంతో జి.ఎం వెంటనే స్పందించి పెద్ద మోటర్ ద్వారా నల్ల చెరువులోకి నీళ్లను మళ్ళించారు మున్సిపల్ గ్రామా రైతులు వారి సమస్య చెప్పడంతో వెంటనే స్పందించిన జిఎం కు అలాగే ముత్యాల గ్రామ సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాసినేని వినోద సత్యనారాయణ రావు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రంగనాయకసాగర్ ఎల్ఎం-6 కెనాల్ నిర్మాణంలో కాంగ్రెస్ ప్రభుత్వ జాప్యం

**- జడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు**

**- కిలోమీటరున్నర పనులపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం 3.20 కోట్ల పరిహారం ఎమ్మెల్యే కవ్వంపల్లి హామీ ఏమైందీ**

సూర్య. ఇల్లంతకుంట.

కాళేశ్వరం 11 వ ప్యాకేజి లో నిర్మించిన రంగనాయక ఎల్ ఎం-6 కేనాల్ నిర్మాణ పనుల్లో కాంగ్రెస్ ప్రభుత్వశీ జాప్యం చేస్తూ రైతులను గోస పెడుతుందని రాజన్న సిరిసిల్ల జడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు పేర్కొన్నారు. మంగళవారం ఇల్లంతకుంట మండలం పెద్దలి ంగాపూర్ గ్రామంలో 11/6 కాలువ అసంపూర్తి పనులను పూర్తి చేయాలని, 12 గ్రామాల రైతులు రిలే నిరాహార దీక్ష చేపట్టి నిరసన కార్యక్రమం 8వ రోజుకు చేరుకోగా బి ఆర్ ఏస్ నాయకులు మద్దతు తెలికారు. అనంతరం ఈ సందర్భంగా సిద్ధశీవేణు మాట్లాడుతూ రంగనాయకసాగర్ ఎల్ఎం-6 కెనాల్ నిర్మాణంలో సర్కారు జాప్యం చేస్తుందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మాజీ మంత్రి కేటీఆర్,మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ ల ఆధ్వర్యం లో కేనాల్ నిర్మాణం పనులను 12 కిలోమీటర్లు పూర్తి చేసిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వశీ అధికారం రెండేళ్లుగడిచిన 11/6 కాలువ పనులను పూర్తి చేయడంలో విఫలమైందని, మాయ మాటలు చెప్పి రైతులను గోస పెడుతు న్నారని ఆరోపించారు.రైతుల సమస్యలను మాన కొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనా రాయణ పట్టించుకోవడం లేదని విమర్శించా రు.సిద్దిపేట జిల్లాలోని రంగనాయకసాగర్ ప్రాజెక్టు నుంచి మండలంలోని పలు గ్రామాలకు సాగునీటిని



అందించే ఎస్ 6 కెనాల్ పనులు చేపట్టాలని పెద్దలింగాపూర్, దాచారం, రామో జిపేట, వెల్జీపూర్, తంగళ్లపల్లి మండలంలోని లక్ష్మీపూర్, బస్వాపూర్ అంకుసా పూర్ తదితర గ్రామాల రైతులకు ప్రయోజనం కలిగే కెనాల్ నిర్మాణ పనులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.గతంలో బోటిమీదిపల్లె గ్రామ శివారు వరకు కెనాల్ పనులు పూర్తి అయ్యా యన్నారు. గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చింద న్నారు.ప్రభుత్వం స్పందించేంత వరకు నిరసన కార్యక్రమం కొనసాగుతుంద న్నారు. ఇల్లంత కుంట,తంగ ళ్ళపల్లి మండలల్లో పలు గ్రామాలకు చెందిన రైతులు గత సంవత్సరం 19 రోజులు దీక్ష చేశారని గుర్తు చేశారు.దీక్ష విరమింప చేయడానికి ఇల్లంతకుంట తహసిల్దార్ ఎండి ఫారుక్ అసంపూర్తి పనులకు సంబంధించిన ప్రొసీడింగ్ నిధులు విడుదల అయ్యాయని, వారంలో పనులు ప్రారంభమ వుతాయని అబద్ధం మాటలు నమ్మిన రైతులు దీక్ష విరమణ చేశారని, సంవత్సరం గడుస్తున్న ఎటువంటి కదిలికలేదన్నారు. అసంపూర్తి పనులు పూర్తయితే 10 వేల ఎకరాల భూమి సాగులోకి వస్తుంద న్నారు. కాలువ నీరు వస్తుందని నమ్మకంతో ప్రస్తుతం కూడా అనేకమంది రైతులు పంట సాగు చేశారని కొద్ది రోజుల్లో నీటి ఎద్దడి ప్రారంభం కాబోతుందని నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. పంటలు ఎండిపోకుండా తాత్కాలిక పంపింగ్ సిస్టంను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఒక 100 మీటర్లు తాత్కాలిక పంపింగ్ సిస్టం ప్రభుత్వ ఖర్చుతో ఏర్పాటు చేస్తే పంటలు ఎండిపో కుండా కాపాడిన వారవుతారని, కాలువ పనులు ఆగిపోవడం వలన నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలని, కాలువ పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి, నాయకులు చెరుకుపల్లి రాజిరెడ్డి, వుడుతల వెంకన్న,కముటం రాములు,ఎలవెని రమేష్ మీసరగండ్ల అనిల్ కుమార్,సావనపెల్లి అనిల్ కుమార్, రేగుల బిక్షపతి,ర్యాగటి రమేష్, రడం ప్రవీణ్, చిలువేరు సంతోష్ రెడ్డి,పండుగ భాస్కర్, గొప్ప శ్రీని వాస్,రైతులు కరికె నవీన్, పయాల బాలయ్య, కౌటం రవి, ఈర కొమురయ్య, కొమ్ముల లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

**- ఆటో డ్రైవర్లకు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డుల పంపిణీ...**

సూర్య,ముస్తాబాద్



ముస్తాబాద్ మండల బి ఆర్ ఎస్ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని మండలం లోని శివకేశవ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిఒచి,తెలంగాణ తల్లి ప్రధాన చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు అందజేశారు.సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి,మాజీ ఎంపి పి జనగామ శరత్ రావు,మండల అధ్యక్షులు భూంపల్లి సురేందర్ రావు,పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కు బహుమతుల ప్రదానం..

.సూర్య బోయినపల్లి




మండలం కోరెం గ్రామం లోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాత్ర అనే అంశం పై వ్యాస రచన కార్యక్రమం నిర్వహించి గెలుపొందిన విజేతలకు ప్రథమ ,ద్వితీయ తృతీయ బహుమతులను నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ భారత దేశ గొప్ప స్వాతంత్ర సమర యోధుడు నేతాజీ అని వారు చేసిన కృషి వల్లే నేడు స్వతంత్రం వచ్చింది అని మహోన్నత పోరాట యోధుడు అని కొనియాడారు.వారిని స్ఫూర్తిగా తీసుకుని నేటి తరం విద్యార్థులు వారి భవిష్యత్ లక్ష్యాల కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతాజీ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బోయిని వేణు యాదవ్,వాలంటీర్స్ ప్రశాంత్,రాజు పాల్గొన్నారు.

## ఘనంగా మాజి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

**- ఆలయాల్లో పూజలు చేసి, మొక్కలు నాటిన బిఆర్ఎస్ శ్రేణులు**

**- గజ సింగవరంలో కేక్ కట్ చేసిన మాజి టెస్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు**

సూర్య గంభీరావుపేట



తెలంగాణ రాష్ట్ర మాజి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు మంగళవారం గంభీరావుపేట మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో కేక్ కట్ చేసి స్థానిక ఆలయాల్లో పూజలు చేశారు. గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామంలో మాజీ టేస్కబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల-శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్ స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి స్థానిక రామాలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు కేసిఆర్ కి దీర్ఘాయుష్షు ఆరోగ్యం కలగాలని ఆకాంక్షిస్తూ నినాదాలు చేస్తూ బాణాసంచాలు కాల్చారు. తెలంగాణ సాధనలో కేసీఆర్ చేసిన సేవలను గుర్తుచేస్తూ, కెసిఆర్ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి జరిగిన తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకట్ యాదవ్ ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి లింగం యాదవ్ రాజేందర్ రత్నాకర్ రాజు దేవేందర్ అల్లే సత్యం నాగరాజ్ గౌడ్ స్వామి శంకర్ శ్రీమతి లతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీర్నపల్లి మండల కేంద్రంలో కోతకు గురైన రోడ్డు..

సూర్య వీర్నపల్లి




వీర్నపల్లి మండల కేంద్రం నుంచి రంగంపేట గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై ప్రయాణం ఇప్పుడు ప్రాణసంకటంగా మారింది. తుకం ఒరే వాగు సమీపంలో ప్రధాన రహదారి భారీగా కోతకు గురైంది. రాత్రి వేళల్లో ఈ దారిలో ప్రయాణిస్తే వాగులో పడిపోయే ప్రమాదం ఉందని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టాలని వారు కోరుతున్నారు.

## గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

**- దమ్మన్నపేటలో సిసి రోడ్డు, మురికి కాలువ నిర్మాణాలకు భూమి పూజ**

**- భూమి పూజ చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ,సర్పంచ్ చంద్ర శేఖర్ రెడ్డి**

సూర్య గంభీరావుపేట



గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని,గ్రామాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ అన్నారు. మంగళవారం గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో సిఆర్ఆర్ రూ. 40లక్షల నిధులతో సిసి రోడ్లు మురికి కాలువల నిర్మాణాలకు స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గడపగడపకు సంక్షేమ పథకాలు అందించడంతోపాటు గ్రామాల అభివృద్ధికి కావలసిన నిధులు ప్రజా ప్రభుత్వం సమకూరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు బలరాంరెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గం నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పనులు ప్రారంభించిన సర్పంచ్ రేండ్ల

సూర్య, సెంటినరీ కాలనీ







రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో మంగళవారం మిషన్ భగీరథ పనులను సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ప్రారంభిఒచారు.గత కొంతకాలంగా మంచి నీటి సమస్యతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ దృష్టికి స్థానికులు తీసుకొనివచ్చారు. వెనువెంటనే గత నెలలో మిషన్ భగీరథ అధికారులను పిలిపించి ఆగిపోయిన పనుల గురించి వివరాలు అడిగి తెలుసుకుని , పైప్ లైన్ వేయడానికి సైట్ క్లియరెన్స్ ఇప్పించి త్వరిత గతిన పనులు ప్రారంభించాలని మిషన్ భగీరథ అధికారులను కోరడం జరిగింది. తద్వారా నిలిచిపోయిన పైపులైన్ పనులను ప్రారంభించడం జరిగింది.

## సెంటినరీ కాలనీలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

సూర్య, సెంటినరీ కాలనీ



తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదిన వేడుకలను రామ గిరి మండలం సెంటినరీ కాలనీలో బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జీ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కాపుర బోయిన భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాణాసంచాలు కాల్చి, కేక్ కట్ చేసి ఆనందోత్సాహాలతో వేడుకలు జరిపారు.ఈ సందర్భంగా నాయకులు కేసీఆర్‌కి దీర్ఘాయుష్షు, ఆరోగ్యం కలగాలని ఆకాంక్షిస్తూ నినాదాలు చేశారు. తెలంగాణ సాధనలో కేసీఆర్ చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన చూపిన దూరదృష్టిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పూదరి సత్యనారాయణ గౌడ్, మేదరబోయిన కుమార్ యాదవ్,నాగేలి సాంబయ్య, పుల్లెల కిరణ్, జోవహర్, మాజీ జడ్పీటీసీ శారద, మాజీ వైస్ ఎంపీపీ కాపురాబోయిన శ్రీదేవి, మండల అధ్యక్షురాలు ఆశా కుమారి, అరుణ, అశ్విని, స్వాతి, అర్చన,వాణి, శంకరమ్మ,ఉదయ్, ఇబ్రహీం, శ్రీనివాస్ రెడ్డి, రాజన్న, ప్రశాంత్, సదానందం, మని, అశోక్, బోకూరి పోశం,అసం తిరుపతి, ఆర్ యాదవ్, గోపాల్, సంతోష్, గండి శ్రీనివాస్, గిటుకు శ్రీనివాస్, రొడ్డ శ్రీనివాస్, శ్రీకాంత్, మగబుల్,కాట అనిల్, సుదీర్, రాజేష్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రమశిక్షణ, నైతిక, సాంస్కృతికల్లో రాణించాలి

## - డిఐఈఓ శరత్ కుమార్

## - ఘనంగా జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థుల హంగామా

**సూర్య,ఇల్లంతకుంట**

విద్యార్థులు చదువుతోపాటు, క్రమశిక్షణ, నైతిక విలువలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా రాణించాలని డిఐఈఓ చెరుకు శరత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఇల్లంత కుంట సర్పంచ్ మామిడి రాజు, రాజన్న సిరిసిల్లడి ఐ ఇ ఓ చెరుకు శరత్ కుమార్‌లు మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని




కోరారు.సర్పంచ్ మామిడి రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైనిక నియామక పరీక్షలకు సిద్ధమయ్యేందుకు అవసరమైన ఉచిత తరగతులు నిర్వహించడంతో పాటు ఉచిత మెటీరియల్ ని కూడా అందజేస్తామని హామీ ఇచ్చారు. యువత మంచి భవిష్యత్తు సాధించేందుకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.ప్రిన్సిపాల్ కె. దేవరాజం మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి అధ్యాపకులు, విద్యార్థులు కలిసి కృషి చేస్తున్నారని చెప్పారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతోఉపయోగపడతాయని పేర్కొన్నారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. నృత్యాలు, గాన ప్రదర్శనలు ప్రేక్షకులను ఉత్సాహపరిచాయి. విద్యార్థులు ఇచ్చిన ప్రసంగాలు కూడా కార్యక్రమానికి మరింత శోభని చేకూర్చాయి. రంగురంగుల వేషధారణలతో వేదికపై వారు చూపిన ప్రతిభకు అందరూ చప్పట్ల వర్షం కురిపించారు. ఈ సాంస్కృతిక ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

## మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల్లో భాగంగా కొడిమ్యాలలో వైద్య సేవా కార్యక్రమం

**సూర్య కొడిమ్యాల**



తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామపంచాయతీ ప్రాంగణంలో భారత రాష్ట్ర సమితి మండల శాఖ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం జరిగింది. కరీంనగర్ నగరానికి చెందిన సన్‌రైజ్ ఆసుపత్రి వైద్య బృందం శిబిరంలో పాల్గొని సుమారు మూడు వందల యాభై మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ హాజరై శిబిరాన్ని ప్రారంభించి, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, తిప్పాయపల్లె గ్రామ సర్పంచ్ ల్యాగల రాజేశం, వివిధ గ్రామాల భారత రాష్ట్ర సమితి సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ మండల పరిషత్ సభ్యులు, పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు, మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతిమ ఆసుపత్రికి బస్సు సౌకర్యం

**సూర్య, సెంటినరీ కాలనీ**




కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో ప్రతి మంగళవారం కరీంనగర్ ప్రతిమ ఆసుపత్రికి బస్సు సేవలు అందుబాటులో ఉంటాయని జూలపల్లి గ్రామ సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్, ఉపసర్పంచ్ గడ్డం రాజ మహేందర్ అన్నారు. ప్రతిమ ఆసుపత్రి బస్సును వారు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉద్దమారి పద్మ, బొల్లంపల్లి సంతోష్ కుమార్, ఇరుగురాల రాజు, ఇరుగురాళ్ల రమేష్, సో ప్పరి సంతోష్ కుమార్, ఇరుగురాల జీవనజ్యోతి వేముల సత్యనారాయణ, బండి శంకర్ వార్డు సభ్యులందరూ గ్రామ ప్రజలు మహిళలు పాల్గొనడం జరిగింది. ఈ యొక్క నిరంతర సేవలు ప్రతి మంగళవారం జూలపల్లి గ్రామ ప్రజలకు అందించేలా కృషి చేయడం జరిగింది ఈ యొక్క అవకాశాన్ని జూలపల్లి గ్రామ ప్రజలందరూ వినియోగించుకోగలరని వారు కోరారు.

## ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య వెల్లటూర్**



భారాస అధినేత, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు 72వ జన్మదిన వేడుకలు వెల్లటూర్ మండలం కోటిలింగాలలో భారస పార్టీ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు.జన్మదినాన్ని పురస్కరించుకుని పార్వతి కోటేశ్వరస్వామి ఆలయంలో కేసీఆర్ ఆరోగ్యం బాగుండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి,సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణ సాధించడంతో పాటు తెలంగాణ రాష్ట్ర రూపురేఖలను మార్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు.తెలంగాణాకు మార్గదర్శి,జాతిపిత కేసీఆర్ అని వారు అభివర్ణించారు.తెలంగాణ ఉన్నంత కాలం ఆయన చేపట్టిన కార్యక్రమాలు చిరస్థాయిగా నిలుస్తాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారాస పార్టీ అధ్యక్షుడు చల్లూరి రామచంద్రం గౌడ్,ప్రధానకార్యదర్శి జూపాక కుమార్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, ముగాల సత్యం,రంగు తిరుపతి,కొప్పుల విద్యాసాగర్, తరాల రమేష్,ధ్యావనపల్లి ఎల్లయ్య, బలసాని రవి,కుదురుపాక అనిల్, రామిల్ల సనీల్,అనుమల తిరుపతి,తరాల తిరుపతి, బలిజ కోటి,ఆగంధ్ర తిరుపతి, బుద్దే మల్లేష్,కొత్త హరీశ్,ధ్యావనపల్లి సుధాకర్, కుశనపల్లి రవి,అల్లం శంకరయ్య, బత్తిని భరత్,ఎర్రోళ్ల మహేష్, సంకోజి తిరుమల చారి,శివరాజం,మోదెల బాపు,మోకెనపల్లి రాజమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య మేడిపల్లి**



తెలంగాణ ఉద్యమ పార్టీ రథసారథి, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలను మంగళవారం రోజు మేడిపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర మేడిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ క్యాతం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పంచి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి గ్రామ సర్పంచ్ మకిలి దాసు, నాయకులు అజిత్ రావు, నల్ల గంగారెడ్డి, మేడిపల్లి గ్రామ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ దేశవేని కృష్ణ, రాజేశ్వర్ రెడ్డి, శ్యామ్, లక్ష్మీ రాజు, తోపారపు అర్జున్, భూమయ్య, రాజం, మల్లేష్, ఆర్మూరి హరీష్, మోతె సారీ, దబ్బా బాబుగౌడ్, తోపారపు నవీన్, నరేందర్‌లు పాల్గొన్నారు.

## రైతులు నానో డిఏపిపై దృష్టి సాధించాలి

**- జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్**

**సూర్య మెట్పల్లి రూరల్**



జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ నానో యూరియా, నానో డిఏపి వాడకం పైన అవగాహనా కల్పించారు మండలంలోని చౌలమద్ది రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పుచ్చకాయ సాగులో మెలకువలు, సాగు పద్ధతులపైన శాస్త్రవేత్తలతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ అధిక యూరియా వాడకం వల్ల భూసారం క్షీణించి పంట దిగుబడి తగ్గుతుందని యూరియా వాడకం తగ్గించి నానో యూరియా వైపు రైతులు మొగ్గు చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు D.రమేష్, మండల వ్యవసాయ అధికారి దీపిక, నరేష్ ఏఈఓ, శ్రీధర్ ఇఫ్కో మేనేజర్ జగిత్యాల, సర్పంచ్ కనుక భారతి, ఉపసర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కమాన్ పూర్‌లో...

## తెలంగాణ జాతిపిత కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని, మంగళవారం కమాన్ పూర్ ప్రాథమిక ఆసుపత్రి ఆవరణలో మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశానుసారం కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు తాటికొండ శంకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణి చేసారు. కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కెసిఆర్ పాత్ర చిరస్మరణీయమని, తెలంగాణని రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపారని తెలిపారు. కెసిఆర్ గారు చేసిన అభివృద్ధి మరువలేనిదని, కెసిఆర్ పేరు లేకుండా చేస్తామని కొంతమంది నాయకులు ప్రగల్భాలు పలుకుతున్నారని, కెసిఆర్ తెలంగాణకి శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు. అభివృద్ధి అంటేనే కెసిఆర్, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అద్భుతమైన పాలన మన కేసీఆర్ అందించారని కొనియాడారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన పార్టీ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు, వార్డ్ సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్ టోర్నమెంట్‌లో అయిలాపూర్ విద్యార్థి

**సూర్య కోరుట్ల రూరల్**

గచ్చిబౌలి, హైదరాబాద్‌లో జరిగే వాలీబాల్ సిఎం కప్ టోర్నమెంట్‌కు అయిలాపూర్ విద్యార్థి ఒరుగంటి వర్షిత్ ఎన్నికైనట్లు పి ఈ టీ విజయ్ తెలిపారు. అయిలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వర్షిత్ అండర్ 18 విభాగంలో ఎంపికైనాడు. ఇటీవల జగిత్యాల జిల్లాలో జరిగిన సిఎం కప్ వాలీబాల్ టోర్నమెంట్‌లో కోరుట్ల నియోజవర్గం టీమ్ రన్నర్ అప్‌గా విజయం సాధించింది. అందులో నుండి వర్షిత్ సిఎం కప్‌కు ఎంపిక కావడం అతని ఆటకు నిదర్శనమని పిఈటీ విజయ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందనభట్ల నరసింహ మూర్తి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు వర్షిత్‌ను అభినందించారు.



# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలో బుధవారం బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా భీమేశ్వర ఆలయంలో కోడెమొక్కు చెల్లించారు.తెలంగాణ చౌక్ వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేపట్టారు. కేసీఆర్ నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో కేసీఆర్ ఉండాలని భీమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. జై కేసీఆర్, జై జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏనుగు మనోహర్ రెడ్డి, గజానందరావు, నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్ తదితరులు ఉన్నారు.



# గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ప్రోత్సహించడం లక్ష్యం

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## - వాలీబాల్ పోటీలకు జ్యోతిప్రజ్వలన, ఒలంపిక్ జెండా ఆవిష్కరణ

**సూర్య,వేములవాడ**



వేములవాడ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజన్న సిరిసిల్ల వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 8వ తెలంగాణ రాష్ట్ర స్థాయి యువతి యువకుల యూత్ వాలీబాల్ పోటీలు ప్రారంభం అయ్యాయి.ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై జ్యోతిప్రజ్వలన, ఒలంపిక్ జెండా ఆవిష్కరించారు.వాలీబాల్ ఆడటానికి వచ్చిన క్రీడాకారులకు స్వాగతం పలికారు.వాలీబాల్ అసోసియేషన్ వారు కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భంగా రాష్ట్ర స్థాయి వాలీబాల్ కబడ్డీ పోటీలను మన ప్రాంతంలో నిర్వహించాలని అడిగారని, వారికి ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు.ఈ ప్రాంతంలో రుద్రంగిలో వాలీబాల్ క్రీడాకారులు ఉన్నారనీ, ఈ ప్రాంతం నుండి జాతీయ స్థాయిలో వారు రాణించడం జరిగిందన్నారు.కబడ్డీలో సనుగుల, మూడపల్లి, నూకలమర్రి లాంటి గ్రామాల్లో అనేక మంది క్రీడాకారులు ఉన్నారనీ, వేములవాడ ప్రాంతంలో అనేక మంది క్రీడాకారులు ఉన్నారనారు.ప్రజా జీవితంలో ఉన్న వాళ్ళం క్రీడాకారులను ప్రోత్సహిస్తామని, నైపుణ్యం కలిగిన క్రీడాకారులనుమట్టిలో మాణిక్యాలు అంటారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు ముందుకు పోయేందుకు మేము ప్రోత్సహిస్తామని, ఆరోగ్య క్రీడలు ఉండాలన్నారు.ఈ వయస్సులో చెడు మార్గంలోకి పోకుండా క్రీడల వైపు యువత వెళ్ళాలన్నారు.సీఎం రేవంత్ రెడ్డి క్రీడాకారులకు సీఎం కప్ ఏర్పాటు చేశారనీ, గ్రామీణ ప్రాంతాల్లో మంచి నైపుణ్యం కలిగిన క్రీడాకారులను బయటకు తీసుకురావడమే సీఎం కప్ లక్ష్యం అన్నారు.సుమారు 45 కు పైగా క్రీడలను సీఎం కప్ క్రీడా పోటీలలో చేర్చడం జరిగిందనీ, గ్రామీణ మండల జిల్లా రాష్ట్రస్థాయిలో క్రీడాకారులను వెలికి తీస్తున్నామన్నారు.

**- క్రీడల పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడల పట్ల చాలా మక్కువతో ఉంటారనీ, ఒలంపిక్స్‌లో మన రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించేలా ముఖ్యమంత్రి క్రీడారణ ప్రోత్సహిస్తున్నారన్నారు.ఒకప్పటి గ్రామీణ క్రీడలపై ఇంకా ఆదరణ అలాగే ఉందన్నారు.గత ప్రభుత్వం 9 ఏళ్లుగా డైట్ చార్జీలు పెంచలేదు, కానీ కాంగ్రెస్ వచ్చాక డేట్ చార్జీలు 40 శాతం పెంచడం జరిగిందన్నారు.యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు కోసం స్థలం సేకరణ జరుగుతుందనీ, రాష్ట్రస్థాయి క్రీడాకారులు ఇవ్వాళ ఉన్నది వేములవాడ రాజన్న ఆలయ సన్నిధిలో ఉన్నారన్నారు.నూతన పాలక వర్గం అందరి మన్నలు పొందుతూ ముందుకు పోవాలని, వేములవాడ పట్టణంలో గత ప్రభుత్వం స్టేడియం నిర్మాణం పక్కన పెట్టారనీ గుర్తుచేశారు. నేడు ప్రజా ప్రభుత్వంలో దాని పనులు ముమ్మరంగా జరుగుతున్నాయనీ, వేములవాడ పట్టణంలో త్వరలోనే 3 ఎకరాల్లో ఇండోర్ స్టేడియం నిర్మాణం చేపడతామని స్పష్టం చేశారు.

# ఆన్లైన్ మోసాలపై అవగాహన పెంచుకోండి

**- రామగిరి ఏఎస్ఐ ఈదునూరి.స్వామి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం పోలీస్‌స్టేషన్ పరిధిలో పన్నూర్ క్రాస్‌రోడ్డులో మంగళవారం పోలీసులు సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఏఎస్ఐ ఈదునూరి స్వామి మాట్లాడుతూ, అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, ఓటీపీలు, బ్యాంక్ వివరాలు, లింకులు వంటి విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కేవలం ఒక చిన్న నిర్లక్ష్యం వల్ల బ్యాంకు ఖాతాల నుంచి డబ్బులు మాయం అవుతున్న ఘటనలు ఎక్కువవుతున్నాయని తెలిపారు. సోషల్ మీడియా, వాట్సాప్, టెలిగ్రామ్ వంటి మాధ్యమాల ద్వారా వచ్చే సందేశాలను ధృవీకరించకుండా స్పందించవద్దని హెచ్చరించారు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని, అధికారిక యాప్‌లు మాత్రమే ఉపయోగించాలని, ఏవైనా మోసపూరిత కాల్స్ లేదా సందేశాలు వస్తే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, ఓదెలు, రవీందర్ పాల్గొని గ్రామస్తులకు పత్రికలు పంపిణీ చేసి వివరాలు తెలియజేశారు. గ్రామస్తులు ఆసక్తిగా పాల్గొని సందేహాలు అడిగి తెలుసుకున్నారు. పోలీసులు ఇలాంటి అవగాహన కార్యక్రమాలను మరింతగా నిర్వహిస్తామని తెలిపారు.

# పదవ తరగతి అంతర్గత మార్కులను పరిశీలించిన తనిఖీ బృందం

**- రికార్డులు తనిఖీ చేసి ధ్రువీకరణ చేసిన టీం అధికారి డాక్టర్ మల్లిఖార్జున్**

**సూర్య గంగాధర**



పదవ తరగతి వార్షిక పరీక్షలలో భాగంగా విద్యార్థుల అంతర్గత మార్కులను బూర్గుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ మల్లిఖార్జున్ బృందం మంగళవారం తనిఖీ చేశారు. గంగాధర మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో డాక్టర్ మల్లికార్జున్ టీం బృందం రికార్డులను పరిశీలించింది. విద్యార్థి వివిధ స్థాయిలలో రికార్డు లలో రాసిన ఆధారంగా సంబంధిత ఉపాధ్యాయులు సరిగా వేశారా..., వాటికీ సంబదించిన రిజిస్టర్‌లో నమోదు జరిగిందా.. అనే విషయాలు తనిఖీ బృందం పరిశీంలించింది. పాఠశాలలో విద్యార్థుల రికార్డులను సబ్జెక్టు వారీగా పరిశీలించారు. ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించిన సబ్జెక్టులు రికార్డ్లో సబ్జెక్టు వారీగా విద్యార్థులు రాసిన ప్రాజెక్టు పనులు స్లిప్ టెస్ట్ లు రాతాంశాలునాలుగు కంపొనెంట్స్ ఆధారంగా అన్ని విధాలుగా సరిగా ఉన్నాయో లేదో సరిచూశారు. తనిఖీ బృందం ధ్రువీకరణ చేసిన మార్కుల జాబితా ఆధారంగా పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు ఆన్లైన్లో మార్కులు పంపిస్తారని తెలిపారు. ఈ తనిఖీ బృందంలో సబ్జెక్టు నిపుణులు నగేష్, భూమయ్య, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కి జన్మదిన వేడుకలు.

**- ముఖ్య అతిథులు జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి.**

**- మండల పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో.**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండల కేంద్రంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గౌ శ్రీ. కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు సన్నీల్ల వెంకటేశం, మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు మండల రైతు సమన్వయ మాజీ అధ్యక్షులు పెనుకుల తిరుపతి జిల్లా మాజీ రైతు బంధు సభ్యుడు సాంబారి కొమురయ్య మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ కర్వేద మహేందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు ఆకవరం శివప్రసాద్ కత్తుల రమేష్ యాల జనార్ధన్ రెడ్డి శ్యామకూర సంపత్ రెడ్డి కాలువల సంపత్ రెడ్డి సన్నీల్ల మల్లేశం ఎస్ కే సిరాజ్, ఉప సర్పంచ్ గీట్ల తిరుపతిరెడ్డి మాజీ సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్ మాజీ సర్పంచ్ బోయిని శ్రీనివాస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా బీసీ సెల్ అధ్యక్షులు అనుమాండ్ల సత్యనారాయణ మాజీ ఉపసర్పంచ్ అన్నాడి మల్లికార్జునరెడ్డి మాజీ మండల అధ్యక్షుడు రామోజీ కృష్ణమాచారి డిఆర్ఎస్ నాయకులు కాశ వేణి రాజు పెనుకుల సురేష్ చెరుకు సంజీవ్ కత్తుల ప్రశాంత్ నిలిగొండ దశరథం కొమ్మెర మహేందర్ రెడ్డి దోనపాటి కృష్ణారెడ్డి అజిత్ రెడ్డి అమర్ శ్రీనివాస్ బూరుగు అనంత రాములు బాపురెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బద్ది పోచమ్మ బోనాలు

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండలం మానాల గ్రామంలోని బద్ది పోచమ్మ బోనాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో వస్తున్న ఆనవాయితీ ప్రకారం శ్రీ శంభు లింగేశ్వర స్వామివారి కళ్యాణం మరుసటి రోజు గ్రామంలోని ప్రతి ఇంటి నుండి మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పుల చప్పుల్లతో ఊరేగింపుగా కుటుంబ సభ్యులతో శంభు లింగేశ్వర ఆలయం పక్కనున్న బద్ది పోచమ్మకు వెళ్ళి నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించారు. ఇలాంటి కార్యక్రమం చేయడం వలన ప్రజలకు ఎలాంటి కీడులు జరగవనీ, వర్షాలు సంమృద్ధిగా కురిసి పాడి పంటలతో గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉంటారని అక్కడి గ్రామస్తుల నమ్మకం. ఇట్టి బోనాలను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్ర శంకర్, మాజీ వైస్ ఎంపిపి పీసరి భూమయ్య, వీడీసీ చైర్మన్, నాయకులు బాధనవేని రాజారాం, నాయిని రాజేశం, కోడూరి రమేష్, జక్కు మోహన్, తిక్క భూమన్న, తూం జలపతి, దిలీప్, శ్రీనివాస్, కుల సంఘాలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీ రాజరాజేశ్వర స్వామి రథోత్సవం

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలం లోని కొత్తపేట శ్రీ రాజరాజేశ్వర స్వామి రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. మహా శివరాత్రి జాతర మహోత్సవం లో భాగంగా చివరి రోజు మంగళవారం స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.రథ హోమం,రథ బలి నిర్వహించి శివ పార్వతుల ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా తీసుకువచ్చి, రథంపై ఎక్కించి, ఆలయం చుట్టు ఒగ్గుడోలు వాయిద్యాల మధ్య, డమరుక మోతల నడుమ భక్తుల భగవన్నామ స్మరణ మధ్య స్వామివారి రథోత్సవం కన్నుల పండు వగా జరిగింది.ఈ కార్యక్రమం లో ఆలయ ఈ ఓ విక్రమ్, చైర్మన్ దానవేణి రాము,ఆయా గ్రామాల సర్పంచ్ లు, మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ గ్రామాల నాయకులు భక్తులు పాల్గొన్నారు.



# సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

**సూర్య గంభీరావుపేట**





గంభీరావుపేట మండలం లింగన్నపేట జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల విద్యార్థినీలు భూక్య అక్షిత 8వ తరగతి, తేజావత్ వసంత 7వ తరగతి లు సీఎం కప్ రాష్ట్రస్థాయి క్యారం పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు సంటి గంగారాం వ్యాయామ ఉపాధ్యాయుడు దాని నరేష్ లు తెలిపారు. హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఈనెల 18 నుండి నిర్వహించే రాష్ట్ర స్థాయి పాల్గొంటారని వివరించారు. విద్యార్థుల ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# ఉద్యమ నేత కేసీఆర్ జన్మదినం

**- పార్టీ శ్రేణుల సంబరాలు... - ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు...**

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో ఘనంగా కేసీఆర్ బాపు 72వ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి మంగళవారం కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సాధించడంతోపాటు తెలంగాణ రూపురేఖలను మార్చేసిన ఘనత కేసిఆర్కే దక్కుతుందన్నారు. తెలంగాణకు మార్గదర్శి,జాతిపిత కేసీఆర్ అని ఆయన అభివర్ణించారు.తెలంగాణ ఉన్నంతకాలం ఆయన చేపట్టిన కార్యక్రమాలు చిరస్థాయిగా నిలుస్తాయని కొనియాడారు. సమాజంలోని అన్ని వర్గాలు కేసిఆర్ ప్రభుత్వం హయాంలోనే లబ్ధి పొందాయన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, మాజీ జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యుడు చాంద్ పాషా, బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్,మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఉస్మాన్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు దేవరాజు,గ్రామ శాఖ అధ్యక్షుడు నాగరాజు, దర్మనాల రామస్వామి, భాస్కర్, సీనియర్ నాయకులు భగవతం,తిరుపతి, పిట్ల లింబాద్రి సంతోష్ నాయక్, దేవరాజు, దేవేందర్, మాజీ ఉప సర్పంచ్ రవి, మీడియా కన్వీనర్ రాజశేఖర్ పాల్గొన్నారు.